www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 142 | శుక్రవారం 12, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం






వివరాలు 6లో..

# తెలంగాణలో ఎంపి ఎలక్షన్స్‌పై కాంగ్రెస్ ఫోకస్

మంత్రులతో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే భేటీ
14 ఎంపి సీట్లలో గెలుపే
లక్ష్యంగా దిశా నిర్దేశం
సమన్వయంతో ముందుకు
సాగాలని ఆదేశం

# సిఎం రేవంత్‌తో గూగుల్ వైస్ భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట గురువారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులపై రేవంత్‌తో చంద్రశేఖర్ చర్చించి ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు.. తెలంగాణ పౌరుల అవసరాలను తీర్చడానికి నాణ్యమైన సేవలను అందించడానికి విస్తృత సాంకేతికత, నైపుణ్యం తమ వద్ద ఉందని చంద్రశేఖర్ వివరించినట్టుగా తెలుస్తోంది. గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఎర్త్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి సాధ్యమయ్యే రహదారి భద్రతపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోమటిరెడ్డి, హరీష్‌లకు షర్మిల ఆహ్వానం

కొడుకు పెళ్లికి రావాలని పత్రికలు అందచేత



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తనయుడు వైఎస్ రాజారెడ్డి నిశ్చితార్థం ఈనెల18న, ఫిబ్రవరి 17న వివాహం జరగనున్న విషయం తెలిసిందే. దీనికి షర్మిల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. అలాగే ప్రముఖులకు స్వయంగా ఆహ్వాన పత్రాలు అందచేస్తున్నారు. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళసైకి ఆహ్వానాలు అందించారు. అలాగే షర్మిల తెలుగు రాష్టాల్లోని పలువురు రాజకీయ ప్రముఖులను పెళ్లికి ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలోనే షర్మిల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రిక అందించారు. అలాగే మాజీ మంత్రి,సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుని సైతం షర్మిల ఆయన నివాసంలో కలిశారు. తన కుమారుడి వివాహానికి కుటుంబ సమేతంగా వచ్చి ఆశీర్వదించాలని కోరారు.



# తెలంగాణ బిజెపికి మరో షాక్

పార్టీని వీడిన యువనేత విక్రమ్ గౌడ్

2 లో..

# అబద్దాల ముందు అభివృద్ధి ఓడింది..



వివరాలు 2లో..

- పనులు చేయకుండా ప్రచారం చేస్తే బాగుండేది
- కాంగ్రెస్ దుష్ప్రచారం వల్లనే ఓడిపోయాం
- అయిన మూడోవంతు సీట్లను గెల్చుకున్నాం
- ఓట్ల తేడాకూడా కేవలం 1.85 శాతం మాత్రమే
- కలసికట్టుగా పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలి
- మహబూబాబాద్ సమీక్షలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల సౌకర్యమే చూసాము కానీ రాజకీయ ప్రయోజనము, రాజకీయ ప్రచారమే గురించి ఏనాడు ఆలోచించలేదని అన్నారు. ప్రజలు కూడా బీఆర్ఎస్‌ను పూర్తిగా తిరస్కరించలేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మహబూ బాద్ పార్లమెంట్ నియోజకర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అబద్దాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.



# రెండు ఎమ్మెల్సీలకు నోటిఫికేషన్ జారీ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. గురువారం ఉదయం అసెంబ్లీ కార్యాలయం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రెండు ఎమ్మె ల్సీలకు విడివిడిగా నోటిఫికేషన్ జారీ అయ్యింది. నేటి నుంచి ఈనెల 18 వరకు నామినేషన్‌లకు గడువు. ఈనెల 22న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. జనవరి 29న ఎన్నికలు జరుగనున్నాయి. ఉదయం 9 గం టల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నిక జరు గనుంది. పోలింగ్ ముగిసిన తర్వాత అదే రోజు సాయంత్రం కౌంటింగ్.. ఫలితం వెలువడనుంది. కాగా.. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి, హుజూరాబాద్ నుంచి పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. దీంతో ఇద్దరు ఎమ్మెల్సీ స్థానాలకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.



2 లో..

# 14నుంచి రాహుల్ న్యాయ్‌యాత్ర

మణిపూర్‌లో మొదలు.. ముంబైలో ముగింపు

వివరాలు 2లో..



# కాంగ్రెస్‌లో అప్పడే కుమ్ములాట

కాంగ్రెస్ పార్టీలో అప్పడే కుమ్ములాటలు మొదలయ్యాయని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తానే రెండో స్థానం అంటున్నాడు. 2028లో బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఎం పదవి రాలేదని ఆయన భార్య వాపోతున్నదని అన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు కార్యాలయంలో ముగిసిన విజిలెన్స్ తనిఖీలు

**జయశంకర్ భూపాలపల్లి,అక్షిత ప్రతినిధి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవ్‌పూర్‌లో గల సాగునీటి శాఖ కార్యాలయంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబ




ంధించి విజిలెన్స్ తనిఖీలు గురువారం ముగిశాయి. మూడు రోజులు పాటు విజిలెన్స్ అధికారులు పలుచోట్ల సోదాలు చేప ట్టారు. అధికారులు పలు రికార్డులను హైదరాబాద్‌కు తమ వెంట తీసుకెళ్లారు. మేడిగడ్డ, కన్నెపల్లి పంపుహస్‌కు సంబం ధించిన కీలక పత్రాలు సీజ్ చేశారు. విచారణ అనంతరం ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్న విజిలెన్స్ ఎస్పీ తెలిపారు.

# కేటీఆర్ వ్యాఖ్యలపై బండి సంజయ్ ఆగ్రహం

**కరీంనగర్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ కోసం కేసీఆర్ రక్తం చిందించారన్న మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఒంట్లో ఉన్నదంతా మద్యమేనని.. రక్తం కాదని.. ప్రజల రక్తాన్ని పీల్చుకు తిన్న రాబందు కేసీఆర్ అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. సమస్యలపై పోరాటం చేసిన వారిని రక్తం కారేలా కొట్టలేదా? అని ప్రశ్నించారు. ప్రజలను దోచుకుతిన్న విషయాన్ని మర్చిపోయి కేటీఆర్ మాట్లాడుతున్నారని, కేసీఆర్ కుటుంబం దోచుకోని రంగం ఏదైనా ఉందా? అని నిలదీశారు. బీజేపీ అధికా రంలోకి వచ్చి ఉంటే కేటీఆర్‌ను బొక్కలో వేసే వాళ్లమన్నారు. కేసీ ఆర్ కొడుకు..ఇంకా అధి కారంలోనే ఉన్నామని అనుకుంటున్నారని, కేటీఆర్ అహం ఇంకా దిగలేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.





## తెలంగాణ బిజెపికి మరో షాక్

### పార్టీని వీడిన యువనేత విక్రమ్ గౌడ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణ బీజేపీకి పెద్ద షాక్ తగిలింది. బీజేపీకి మాజీమంత్రి ముకేష్ గౌడ్ కుమారుడు, యువనేత విక్రమ్ గౌడ్ రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను.. పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. పార్టీలో కొత్త వారిని అంటరాని వారుగా చూస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. క్రమశిక్షణకు మారు పేరంటూ పెద్ద నాయకులు కొట్టుకుంటుంటే చోద్యం చూస్తున్నారని విమర్శలు గుప్పించారు. పార్టీ కోసం ఏమీ ఆశించకుండా పని చేసినా గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. ఏదో ఒక గ్రూప్ రాజకీయాలలో ఉంటేనే పార్టీలో మనుగడ అని చెప్పుకొచ్చారు. ప్రజాబలం లేని వారికి పెద్దపీట వేసి వారి కింద పనిచేయాలని చెబుతున్నారన్నారు. ఎన్నికల్లో ఓటమికి ఎవరు బాధ్యత తీసుకోలేదని లేఖలో విక్రమ్‌గౌడ్ పేర్కొన్నారు.

## 14నుంచి రాహుల్ న్యాయ్‌యాత్ర

### మణిపూర్‌లో మొదలు..ముంబైలో ముగింపు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర జనవరి 14న మణిపూర్ నుంచి ప్రారంభం కానుందని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి శమా అహ్మద్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఈ మేరకు తెలిపారు. మణిపూర్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల గుండా కొనసాగి ముంబయిలో ముగుస్తుందన్నారు. ఈ క్రమంలో యాత్రలో భాగంగా 110 జిల్లాలు, 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ స్థానాలను కవర్ చేయనున్నట్లు చెప్పారు. ఈ యాత్ర కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు. అంతేకాదు ఈ యాత్రలో భాగంగా దేశంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలను ప్రస్తావించనున్నట్లు చెప్పారు. దీంతోపాటు దేశంలో యువత ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. బీజేపీ(ఃఏఖ) ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని శమా అహ్మద్ ఆరోపించారు. మరోవైపు నిత్యావసరాల ధరలతోపాటు ఇంధన ధరలు కూడా భారీగా పెరిగిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ అబద్ధాలు చెబుతూ సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి విమర్శించారు. దీంతోపాటు పలు చోట్ల ఆదివాసీ, అల్ప వర్గాల మీద దాడులు జరుగుతున్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో మహిళలపై జరిగిన దాడులకు న్యాయం జరగడం లేదని ఎద్దేవా చేశారు. అంతేకాదు ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇక బ్రిజ్ భూషణ్ విషయంలో ఆధారాలతో సహా తప్పిదాలు జరిగినట్లు ఫిర్యాదులు అందినా కూడా ఇప్పటివరకు అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని శమా అహ్మద్ ప్రశ్నించారు.

## దళితబంధు కోసం కొందరి ఆందోళన

**నిజామాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెలరోజుల్లోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదిని బిఆర్ఎస్ విమర్శిస్తోంది. ఈ క్రమంలో కొందరు దళితబంధు కోసం అంటూ దర్నాకు దిగారు. గత ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అ దళితుల అభ్యున్నతి కోసం తీసుకొచ్చిన పథకాన్ని రద్దు చేయొద్దని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన యూనిట్లకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది దళితులు ఆర్థికంగా బాగుపడ్డారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దళితబంధు పథకం అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో దళిత సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయని అంటున్నారు. అయితే ఇదంతా బిఆర్ఎస్ ప్రోద్బలంతో జరిగిందని స్థానికులు విమర్శిస్తున్నారు.

## నగర శివారులో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ శివారులో భారీగా గంజాయి పట్టుబడింది. గురువారం ఉదయం అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు ట్రావెల్స్ బస్సుల్లో తరలించేందుకు ప్రయత్నించిన 30 కేజీల గంజాయిని గుర్తించిన అదికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎనిమిది మంది గంజాయి గ్యాంగ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో అందరూ యువకులే ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారని, హైదరాబాద్ లో గంజాయిని డోర్ డెలివరీ చేసేందుకు ఎ÷–లాన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై కేసు నమోదుచేసి దర్యాప్తు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్‌లో అప్పుడే కుమ్ములాటు

### హామీలు నెరవేర్చే పరిస్థితి లేదు: కడియం

### బిఆర్ఎస్‌ను టిఆర్ఎస్‌గా మార్చాల్సిందేనా?

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీలో అప్పుడే కుమ్ములాటలు మొదలయ్యాయని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తానే రెండో స్థానం అంటున్నాడు. 2028లో బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఎం పదవి రాలేదని ఆయన భార్య వాపోతున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ 420 హామీలు నెరవేర్చే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్, హరీశ్ రావు కృష్ణార్జునులని స్పష్టం చేశారు. కార్యకర్తలకు అగ్ర నాయకత్వం అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. దళితబంధు పథకాన్ని ఆపటం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా లబ్దిదారులకు పథకాన్ని వర్తింపజేయాలని ఆయన సూచించారు. హామీలు నెరవేర్చే పరిస్థితి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదిలావుంటే తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన టిఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పార్టీ పేరును మార్చడంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారిన తెలుస్తోంది. బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీ పేరును తిరిగి టిఆర్ఎస్ మార్చాలని సూచించారని అంటున్నారు. పార్టీ అంతర్గత సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. కార్యకర్తలంతా అందుబాటులో ఉండి పార్టీని బలోపేతం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఎన్నికలకు ముందు, కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి అడుగు పెట్టాలనే నేపథ్యంలో జాతీయ ఫ్రంట్‌లో మరింత ఆకర్షణను కలిగి ఉండటానికి టిఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పార్టీకి బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) అని పేరు పెట్టారు.

# అబద్ధాల ముందు అభివృద్ధి ఓడింది..

### పనులు చేయకుండా ప్రచారం చేస్తే బాగుండేది

### కాంగ్రెస్ దుష్ప్రచారం వల్లనే ఓడిపోయాం

### అయితన మూడోవంతు సీట్లను గెల్చుకున్నాం

### ఓట్ల తేడాకూడా కేవలం 1.85 శాతం మాత్రమే

### కలసికట్టుగా పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలి

### మహబూబాబాద్ సమీక్షలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల సౌకర్యమే చూసాము కానీ రాజకీయ ప్రయోజనము, రాజకీయ ప్రచారమే గురించి ఏనాడు ఆలోచించలేదని అన్నారు. ప్రజలు కూడా బీఆర్ఎస్ ను పూర్తిగా తిరస్కరించలేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మహబూబాద్ పార్లమెంట్ నియోజకర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అబద్దాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని అన్నారు. వందలాది సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వ హయాంలో అమలు చేసినా,ఏనాడు కూడా ప్రజలను లైన్లలో నిలబెట్ట లేదని స్పష్టం చేశారు. .బీఆర్ఎస్‌కి మూడో వంతు సీట్లు 39 వచ్చాయి. 14 స్థానాల్లో ఓటమి కేవలం గరిష్టంగా 6 వేల ఓట్ల తోనే జరిగింది. మొత్తంగా కాంగ్రెస్ మనకు తేడా కేవలం 1.85 శాతం అన్నారు. పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుంటామని అన్నారు. అనుబంధ సంఘాలను బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడ తామని అన్నారు. గిరిజనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పొడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలు అనేక కార్యక్రమాలను మన ప్రభుత్వం గతంలో అందించిందన్నారు. అయినా గిరిజనం ఎక్కువ ఉన్న చోట్లకూడా ప్రజలు పూర్తి మద్దతు మనకివ్వలేదు, ఇలాంటి వాటన్నింటి సమీక్ష చేసుకుని ముందుకుపోతామన్నారు. ప్రజలు మనకు పదేళ్లు అవకాశం ఇచ్చారు. అధికారంలోకి వస్తాం అని కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా అనుకో లేదు. నోటికి ఏది వస్తే అది హామీలుగా ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారని కేటీఆర్ అన్నారు. ఆరు గ్యారెంటీలు అన్నారు. కానీ 420 హమీలిచ్చారు.కాంగ్రెస్ వాళ్ల తప్పుడు ప్రచారం నమ్మి ప్రజలు గొప్పగా పని చేసిన నాయకులను కూడా తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు ఇవ్వలేదు అని తప్పుడు ప్రచారం చేశారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపంచారు. తొమ్మిది న్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. అంతేకాదు దేశంలో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మేము ఏనాడు చెప్పుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అత్యధిక వేతనాలు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ మేము చెప్పుకోలేదు, ప్రచారం చేసుకోలేదన్నారు. దేశంలో అందరికన్నా ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులకు 73శాతం జీతాలు పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్. 29 లక్షల ఫించన్లను 46 లక్షలకు పెంచినా ఏనాడు చెప్పుకోలేదని గుర్తు చేశారు. దేశంలో అందరికన్నా ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వమే కానీ ఇలాంటి అనేక అంశాలను చెప్పుకోవడంలో విఫలమయ్యాం. అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్దాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే మేమే గెలిచే వాళ్లం అన్నారు. స్థానిక సంస్థల నుంచి మెదలుకొని, అసెంబ్లీ దాకా బలమైన నాయకత్వం మనకున్నది. బలమైన ప్రతిపక్షం మనది. అన్నిటికి మించి కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడు మనకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలే మన గెలుపునకు సోపానం కావాలన్నారు. ఎన్నికల ముందు రైతు రుణమాఫీ చేస్తామంటూ రేవంత్ రెడ్డి అనేక మాటలు మాట్లాడారు. రుణం ఉన్నవాళ్లే కాదు, వ్యవసాయ రుణం లేనివాళ్లు కూడా తీసుకోండని సూచించారు. అధికారంలోకి రాగానే వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దారిలేకనే అప్పులంటూ, శ్వేతపత్రాలంటూ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. ఇలాంటి పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుందాం. అనుబంధ సంఘాలను బలోపేతం చేసుకుందామన్నారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. గిరి జనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పోడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో కొనసాగించింది. అయినా గిరిజనులు ఎక్కువ ఉన్న చోట్లకూడా ప్రజలు పూర్తి మద్దతు మనకివ్వలేదన్నారు. ఇలాంటి వాటన్నింటిపై ఆత్మవిమర్శ చేసుకుని ముందుకుపోదామని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...

**లక్ష రూపాయల ఎల్‌ఓసి అందజేసిన రమణారెడ్డి...!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం దబ్బగుంటపల్లి గ్రామానికి చెందిన ముచ్చన్నపల్లి ఇజ్రాయిల్ గారి కుమారుడు దేవదానం గారికి అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స కోసం అడ్మిట్ కావడం జరిగింది. వారికి ఆపరేషన్ అవసరం ఉన్నందున ఎల్ ఓ సి కోసం జనగామ జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి జనగామ శాసనసభ్యులు గౌరవనీయులు పల్లా రాజేశ్వర్ రెడ్డి , దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే వెంటనే ఎల్ ఓ సి కింద 1,00,000 మంజూరు చేయడం జరిగింది. అట్టి ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఇర్రి రమణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఇజ్రాయిల్ కుటుంబం సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ షబ్బీర్ అహ్మద్ , మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి , ఐఏఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షులు జిల్లా సందీప్ , బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ , నాయకులు జంగిడి సిద్ధులు , బొమ్మెన సందీప్ గౌడ్ , బొడిగం గోవర్ధన్ రెడ్డి , గుర్రాల అనిల్ రెడ్డి , గంగపురం నందం తదితరులు పాల్గొనడం జరిగింది...

## వేదిస్తే మాకు ఫిర్యాదు చేయండి..సత్యనారాయణ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మహిళలు, యువతులు, విద్యార్థినిలను ఎవరైనా ఇబ్బందులు పెడితే, వేధిస్తే షి టీంకు గాని సమీపంలోని పోలీస్ స్టేషన్లో గాని ఫిర్యాదు చేయాలని షి టీం, రూరల్ ఇన్స్పెక్టర్లు ఆర్.గోపి, ఎం.సత్యనారాయణలు కోరారు. గురువారం మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శ పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ బాలికలను వేధిస్తే పోస్కో చట్టం కింద కేసు నమోదు చేస్తామని వారు అన్నారు. సెల్ ఫోన్లు అధికంగా వాడడం వల్ల సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి ఇబ్బంది పడతారని, తెలియని వారీతో దూరంగా ఉండాలని, బ్యాంకు ఖాతా నంబర్, ఆధార్ నంబర్ల ఇవ్వొద్దని తెలిపారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు సహకరించాలని కోరారు. మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఆర్. కొటేష్, ఎఎస్ఐ తబిత, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ ను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ మక్బుల్ అహమ్మద్

**వేములపల్లి అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనఅభయ హస్తం ఆరుగ్యారెంటీల దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను గురువా రం స్పెషల్ ఆఫీసర్ మక్బుల్ అహమ్మద్ పరిశీలించారు.మండల కేంద్రంలోని మండలప్రజా పరిషత్ కార్యాలయంలో చేపట్టిన అభయహస్తం అరు గ్యారెంటీ దరఖాస్తుల ఆన్ లైన్ ను ఎంపీపీ పుట్టల సునీత –కృపయ్య, తహసీ ల్దారు శ్రీనివాస్ శర్మ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల్లో కంటే వేములపల్లి మండలంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్ లైన్ కార్యక్రమంవేగంగాజరుగుతుందని ఎలాంటి తప్పు ఒప్పులు లేకుండా అన్ లైన్ పక్రీయను సకాలంలో పూర్తి చేయాలని కోరారు.

## యశ్వంతపూర్ గ్రామంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్: సిహెచ్. శివలింగయ్య...

**జనగామ అక్షిత ప్రతినిధి**

గురువారం నాడు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జనగామ మండలం యశ్వంతపూర్ గ్రామంలోని సెంట్రల్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ గోడౌన్స్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని, గోడౌన్లో భద్రపరుచుటకు అన్ని వసతులు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై గోడౌన్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో డి సి ఎస్ ఓ రోజా రాణి, డి ఎం సివిల్ సప్లై ప్రసాద్, సంబంధిత విభాగాల సిబ్బంది రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



## దాచిన పీడీఎస్ బియ్యం పట్టివేత.



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

ఈ రోజు గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 14 క్వింటాళ్ల ప్రజా పంపిణి బియ్యాన్ని సీజ్ చేయడం జరిగింది. గరిడేపల్లి ఎస్ఐ పి వెంకట్ రెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ముత్యాల కృష్ణమూర్తి ఇంటిలో అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యం డ0పు చేసినాడు అని పక్కా సమాచారం మేరకు అతని ఇంటిపై రైడ్ చేయగా అతని ఇంటిలో 14 క్వింటాల ప్రజాపంపిణీ బియ్యం లభించినాయి. అవి ప్రజా పంపిణి బియ్యం అని తేలడంతో పట్టుబడి చేసి అతనిపై కేస్ నమోదు చేయడం జరిగింది అని యస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపినారు. ఈ దాడిలో ఎస్ఐ తో పాటు సిబ్బంది శ్రీకాంత్, జుబేర్ పాషా పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**పరారీలో ఉన్న నలుగురు నేరస్తులు అరెస్ట్**

**మిర్యాలగూడ సిఐ సత్యనారాయణ**

**మండల ఎస్ఐ కైగూరి నరేష్**

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి చనిపోవడానికి కారకులైన నలుగురిని పట్టుబడి చేసి రిమాండ్ నిమిత్తం మిర్యాలగూడ కోర్టులో ప్రవేశపెట్టినట్లు మిర్యాలగూడ సిఐ సత్యనారాయణ ,మండల ఎస్సై కైగూరి నరేష్ తెలిపారు. గురువారం నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన సాదినేని గోవిందా రావు (32), తండ్రి నారాయణ అనే వ్యక్తి తన భార్య శ్రీవిద్య, అత్త లలిత, మామ యలమంద, బామ్మర్ది వీరకృష్ణ, కలిసి మానసికంగా వేధించడంతో జీవితంపై విసుగు చెంది గత సంవత్సరం డిసెంబర్ 28, 2023 తారీకు రోజున పురుగుల మందు తాగి మరణించడంతో ఆ రోజు నుండి పరారీలో ఉన్న నలుగురిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన సీఐ సత్యనారాయణ, ఎస్సై నరేష్ లు గురువారం మిర్యాలగూడలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్నారని సమాచారం మేరకు వెళ్లి పట్టుబడి చేసి రిమాండ్ నిమిత్తం మిర్యాలగూడ కోర్ట్ నందు ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు.



# యాదవ సంఘం క్యాలెండర్ 2024 ఆవిష్కరణలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



రాయదుర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో భేరి రామచంద్ర యాదవ్ క్యాలెండర్ ఆవిష్కరించి ఈ సంవత్సరం దేశ ప్రజలందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని అన్నారు. బీసీలంతా ఐక్యమై రాజ్యాధికారం దిశగా మన హక్కులు సాధించుకునే దిశగా సాగాలని అన్నారు.రాయదుర్గం యాదవ సంఘం శేరిలింగంపల్లి లో ఆదర్శంగా నిలిచిందని సంఘంలో ప్రతి ఒక్కరు అంజిమాన్ చిట్టి ప్రతినెల నిర్వహించి ఐక్యతకు చాటుతున్నారని యాదవ అభివృద్ధి కోసం యాదవ్ సంఘం కృషి చేస్తుందని అన్నారు. యాదవ్ సంఘం అధ్యక్షుడు అప్పల కృష్ణ యాదవ్ వాళ్ళ నాన్న పేరు మీద సుమారుగా 3 లక్షల రూపాయల టెంట్ హౌస్ సామాను యాదవులకు, అన్ని వెనుకబడిన కులాలందరికి కూడా ఫ్రీగా టెంట్ హౌస్ సామాన్లు అన్ని శుభకార్యాలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. సంఘం సభ్యుల గాని నిరుపేదలు ఎవరైనా సరే ఏ సమస్య వచ్చినా సంఘం అన్ని విధాల వారికి సంఘం కృషి చేస్తుందన్నారు. మరి ఈ సంఘం ఐక మత్యంతో అందరూ కూడా సంఘం అభివృద్ధికి కృషి చేయాలని భేరి రామచంద్ర యాదవ్ అన్నారు. సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం సభ్యులు అందరూ కూడా ఐకమత్యంగా సేవా కార్యక్రమాలు చేయడంతో సంఘం సభ్యులను భేరి రామచంద్ర యాదవ్ అభినందించారు.రాయదుర్గం యాదవ సంఘం శేరిలింగంపల్లిలో ఆదర్శంగా నిలిచిందని సంఘంలో ప్రతి ఒక్కరు అంజిమాన్ చిట్టి ప్రతినెల నిర్వహించి ఐక్యతకు చాటుతున్నారని యాదవ అభివృద్ధి కోసం యాదవ్ సంఘం కృషి చేస్తుందని అన్నారు. యాదవ్ సంఘం అధ్యక్షుడు అప్పల కృష్ణ యాదవ్ వాళ్ళ నాన్న పేరు మీద సుమారుగా 3 లక్షల రూపాయల టెంట్ హౌస్ సామాను యాదవులకు, అన్ని వెనుకబడిన కులాలందరికి కూడా ఫ్రీగా టెంట్ హౌస్ సామాన్లు అన్ని శుభకార్యాలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. సంఘం సభ్యుల గాని నిరుపేదలు ఎవరైనా సరే ఏ సమస్య వచ్చినా సంఘం అన్ని విధాల వారికి సంఘం కృషి చేస్తుందన్నారు. మరి ఈ సంఘం ఐక్యమత్యంతో అందరూ కూడా సంఘం అభివృద్ధికి కృషి చేయాలని భేరి రామచంద్ర యాదవ్ అన్నారు. సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం సభ్యులు అందరూ కూడా ఐకమత్యంగా సేవా కార్యక్రమాలు చేయడంతో సంఘం సభ్యులను భేరి రామచంద్ర యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం యాదవ సంఘం అధ్యక్షులు అప్పాల కృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులు అల్లాడి యాదయ్య యాదవ్, నాగపురి కృష్ణ యాదవ్, గోదా సుధాకర్ యాదవ్, మెట్టు ప్రవీణ్ యాదవ్, నాగపురి అశోక్ యాదవ్, నాగపురి మహేష్ యాదవ్, బండ ప్రవీణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సరిహద్దుల వరకు సాగుతున్న అక్షింతల పంపిణి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

అంతా రామమయం ఈ జగమంతా రామ మయం,అయోధ్య రాముని ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా వాడవాడలా అయోధ్య రాముల వారి అక్షింతలు పంచే శుభ తరుణంలో గురు వారం రోజున మక్త మహబూబ్ పేట్ గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నుండి మేళతాళాలతో అయోధ్య రాముల వారి అక్షింతలు రామసేవక భక్త బృందాలు ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ మాహత్కార్యంలో ఆలయ కమిటీ వారు, హిందూ బంధువులు అనేకమంది మహిళలు పిల్లలు పెద్దలు రామసేవలో పాల్గొని తరించారు.జై హనుమాన్, జై శ్రీరామ్ అంటూ భజన కీర్తనలు పాడుతూ వాడ వాడలా మారుమోగాయి.

# బైండ్ల సంఘం సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం నియామకం.



**సిద్ధిపేట జనవరి 11 అక్షిత న్యూస్.**

బైండ్ల భవనయ సంఘం సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కొమురవెళ్ళి మల్లన్న స్వామి దేవస్థానం ఆవరణలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షుడుగా మారపాక శివ కుమార్ . ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి భరత్ కుమార్ నియమించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏదుల్ల గౌరీశంకర్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏర్పుల భాస్కర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ.. కొమురవెల్లిలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పట్నాలకు సంబంధించి ఒగ్గు పూజారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామదేవతల పూజారులైన బైండ్ల పూజారులకు మాత్రమే అమ్మవారికి పట్నాలు వేసే హక్కు ఉంటుందన్నారు. ఈసందర్భంగా జిల్లా కమిటీ నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి గణేష్ , రాష్ట్ర కార్యదర్శి ఉప్ప నూతల నర్సింగరావులకు మరియు జిల్లా బైండ్ల కుల పెద్దలకు నూతన కార్యవర్గం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వాసవి క్లబ్ కోదాడకు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డు అభినందనీయం





## అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ సేవలను కొనియాడిన ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

వాసవి క్లబ్ కోదాడ 2023 లో చేసిన పలు సేవా కార్యక్రమాలను గుర్తించి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు అంతర్జాతీయ అత్యుత్తమ క్లబ్ గా ప్రకటించటం జరిగింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఐపీసీ చల్లా విజయశేఖర్, జిల్లా ఇంచార్జి పబ్బా గీత, రీజియన్ చైర్మన్ 2023 జగిని ప్రసాద్, జోన్ చైర్మన్ 2023 చల్లా లక్ష్మీనరసయ్యలు పూర్వ వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు ఇమ్మడి సతీష్ బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్ లకు అందచేశారు. ఈ సందర్భముగా పూర్వ క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్ మాట్లాడుతూ క్లబ్ సిగలో మరొక కలికితురాయి వచ్చి చేరిందని, గత సంవత్సరం అవార్డుల పంట పండించామని, రీజియన్ నుండి మొదలుకొని అంతర్జాతీయం వరకు ఎన్నో అవార్డులు పలుకరించటం గత సంవత్సరమును మరిచిపోలేని గోల్డెన్ సంవత్సరంగా మలిచామని అన్నారు.




వాసవి క్లబ్ లో నాకు అన్ని విధాలుగా సహకరించిన మా కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపీసీ చల్లా విజయశేకర్, జిల్లా ఇంచార్జి పబ్బా గీత మరియు కార్యవర్గ సభ్యుల కృషి సహకారం ఎంతో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జి గరిణే శ్రీధర్, ప్రస్తుత ఆర్ఈసి బండారు శ్రీనివాసరావు, ప్రస్తుత క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు, ఉపాధ్యక్షులు గుడుగుంట్ల సాయి, వెంపటి వెంకటేశ్వర్లు (సిరిపురం), వంగవీటి గురునాథం, బెలిదే అశోక్, బెలిదే భరత్, చల్లా అశోక్, వెంపటి పాల్గొన్నారు.

# వరంగల్ బల్దియా ఎదుట స్వచ్ఛ ఆటో డ్రైవర్లు ఆందోళన



**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట స్వచ్ఛ బారత్ ఆటో కార్మికుల ధర్నా శ్రమకు తగిన వేతనం చెల్లించాలంటూ వాహనాల మరమ్మతులు సైతంసకాలంలో చేయించి జీతాలు సకాలం లో చెల్లించాలి ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేస్తూ పెండిగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని కార్యలయం ఎదుట ధర్నా, బల్దియా ఎదుట ఏకమైనా స్వచ్ఛ భారత్ ఆటో కార్మికులు తమ డిమాండ్ల సాధనకు పోరాడుతామన్నారు. కార్యక్రమం లో స్వచ్ఛ అటో డ్రైవర్ లు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి జయంతి ఉత్సవాలు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

టీఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. మండల శాఖ అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితనం, బాల్యవివాహాలు, సతీసాగమనం, మూఢనమ్మకాలు వంటి అమానవీయ పద్ధతులను రూపుమాపేది విద్య అని తన భర్త మద్దతుతో పాఠశాలు స్థాపించి విద్య నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే. ఆ సమయంలో తనకు ఎదురైన ఎన్నో ఆటుపోట్లను అవమానాలను భరించి చివరకు తను ధరించిన దుస్తులు కూడా మార్చుకుని వచ్చి బడుగు బలహీన వర్గాలకు అక్షర జ్ఞానం కలిగించిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె లక్ష్యసాధన కోసం మనందరం చేయి చేయి కలిపి ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఏ కవిత ఉపాధ్యాయురాలు ఏకే సునీత, జి శ్వేత,పర్వీన్ సుల్తానా, ఎస్ రేఖ, ఏం స్వాతి, టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యక్షురాలు కొండమీది కృష్ణవేణిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్, పెద్దాపురం సర్పంచ్ జిల్లాల సైదులు, కార్యదర్శులు మెహతాబ్ గని, రజియుద్దిన్, రవి, గణేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# వీది వ్యాపారాలు కూల్చివేతలను ఆపాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ నక్కలగుట్ట లోను వరంగల్ మహానగరంలోని వివిధ ప్రాంతాలలో కార్పొరేషన్ అధికారులు తొలగిస్తున్న వీధి వ్యాపారాలను ఆపాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రషీద్ కి విజ్ఞప్తి చేశారు బాధిత వీధి వ్యాపారులు మల్లేశం రమేష్ తో కలిసి అడిషనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ దశాబ్దాలుగా వీధి వ్యాపారం పై ఆధారపడి



జీవిస్తున్న వీధి వ్యాపారులకి ప్రత్యామ్నాయం చూపకుండా వారి షాపులను వ్యాపారాలను తొలగించటం అన్యాయమని అభిప్రాయపడినారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవ తీసుకొని మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి వ్యాపారాల తొలగింపుని తత్కాలికంగా నిలుపుదల చేశారు కానీ వీధి వ్యాపారులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినారు స్వనిధి పథకం ద్వారా దేశంలో అత్యధికంగా వరంగల్ నగరంలోని వీధి వ్యాపారులే లబ్ధి పొందారు అనే విషయాన్ని గుర్తు చేస్తూ విధి వ్యాపారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు అడిషనల్ మున్సిపల్ కమిషనర్ రషీద్ స్పందిస్తూ ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం కలిగించని వీధి వ్యాపారులకు అన్యాయం జరగకుండా చర్యలు చేపడతామన్నారు.

# జీఓ రద్దు చేయాలి


**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు నిర్మాణానికి 100 ఎకరాల వ్యవసాయ భూములను కేటాయించడాన్ని నిరసిస్తూ వరంగల్ ములుగు రోడ్ లోని వ్యవసాయ కళాశాల ముందు విద్యార్థులు ఆందోళన కళాశాల వ్యవసాయ పరిశోధన భూములను ఇతర అవసరాలకు కేటాయించి పరిశోధనలకు విఘాతం కలిగించే ఆలోచనలు రద్దు చేసుకోవాలని ఆందోళన చేపట్టారు.ఆలోచన రద్దు చేసే వరకు భూములను కాపాడేందుకు ఎంత వరకైనా పోరాడుతామని అన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల తెరపైకి మళ్ళీ ఎస్పీ నాగరాజు పేరు.

**వరంగల్,అక్షిత బ్యూరో :**

మహబూబాబాద్ డిఎస్పీగా ఈ..ప్రాంతంలో చెరగని ముద్రవేసిన నాగరాజు..లి నవంబర్ 2014 నుండి, డిసెంబర్ 2015వరకు మహబూబాబాద్ డిఎస్పీగా బాధ్యతల నిర్వాహణ..! రాష్ట్రంలోనే సంపూర్ణ గుడుంబారహిత డివిజన్ గా మానుకోటను మార్చిన నాగరాజు.. మిషన్ కాకతీయ, స్వచ్ఛభారత్, హరితహారం, ఆత్మహత్యలనివారణ, గ్రామీణస్థాయి నుంచి డివిజన్ స్థాయి దాకా క్రీడోత్సవాలు.., చట్టాలపట్ల, ట్రాఫిక్ నిబంధనలపట్ల అవగాహనసదస్సులు, విద్యార్థులు పరీక్షలలో ఉత్తమఫలితాలు సాదించేందుకు శిక్షణ కార్యక్రమాలు.. ఇలా ప్రతిచోట తన ప్రత్యేకతను చాటుకుంటూ.., ప్రజలతో కలిసిపోతూ.. డివిజన్ వ్యాప్తంగా ప్రతిఇంటికి పరిచయమైన డిఎస్పీ నాగరాజు.. మహబూబాబాద్ ప్రాంతంలో ప్రజల్లో విపరీతంగా పెరిగిన ఆదరణతో అప్పటి టిఆర్ఎస్ నేతల్లో ఆందోళన..!! తమకు రాజకీయంగా పోటీ అవుతాడేమోనని టిఆర్ఎస్ నేతలే బలవంతపు బదిలీ చేయించారంటూ అప్పట్లో విస్తృతంగా ప్రచారం..! ప్రస్తుతం హైదరాబాద్ లో అసిస్టెంట్ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా డిజిపి కార్యాలయంలో విధులు.. బదిలీ అయ్యి ఏండ్లుగడిచినా ఇంకా కొనసాగుతున్న "నాగరాజుయువసేన", "నాగరాజు మా..దోస్త్" వంటి పలు సంస్థలు ఈసారి ఖచ్చితంగా పార్లమెంట్ ఎన్నికల బరిలోకి దిగాల్సిందే అని పట్టుబడుతున్న నాగరాజు అభిమానులు.. అధికార కాంగ్రెస్ పార్టీతో ఆదినుంచి నాగరాజుకు, వారి కుటుంబానికి మంచి సంబందాలు.. ఖమ్మం పట్టణ కేంద్రానికి చెందిన నాగరాజుకు, మాజీముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మాజీ పిసిసి అద్యక్షుడు మల్లు అనంతరాములు వంటి కాంగ్రెస్ నేతలతోనూ, వారికుటుంబాలతోనూ ఆత్మీయఅనుబందం.. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందే విఆర్ఎస్ పెట్టిన ఎస్పీ నాగరాజు, విఆర్ఎస్ ఇస్తే కాంగ్రెస్ తరుపున బరిలోకి దిగుతారో.. ఏమో అనే అనుమానంతో కావచ్చు.. విఆర్ఎస్ అంగీకరించని గత బిఆర్ఎస్ ప్రభుత్వం.. నాగరాజు కు



విస్తృతంగా సంబందాలు ఉన్న కాంగ్రెస్ అధికారంలోకి రావడం.., ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు రానుండడంతో మహబూబాబాద్ (ఎస్టీ) పార్లమెంట్ స్థానం నుండి పోటీచేయాలని ఎస్పీ నాగరాజుపై పెరుగుతున్న ప్రజల ఒత్తిడి.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుటుంబంతో ఉన్న స్నేహాన్ని, మహబూబాబాద్ పార్లమెంట్ వ్యాప్తంగా ఉన్న సంబందాలను, ప్రజలకోసం పనిచేసే పోలీస్అధికారిగా ఉన్న ఇమేజ్, ఇప్పటికీ నాగరాజు వెంట నడవడానికి సిద్ధంగా ఉండే అనుచరులను ఉపయోగించుకొని ప్రత్యక్షరాజకీయాల్లోకి నాగరాజు వస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్న అన్ని వర్గాలు.. రెండుసంవత్సరాలకు మించిన సర్వీస్ ఉన్నా నాగరాజు విఆర్ఎస్ పెట్టుకోవడం వెనుక ఖచ్చితంగా రాజకీయకోణం ఉంటుందని మహబూబాబాద్ పార్లమెంట్ నుండే ఆయన తన ప్రస్థానాన్ని ప్రారంబిస్తారని పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నట్టు అభిమానులు అంటున్నారు.

# సిఏ ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన ఓరుగల్లు ముద్దుబిడ్డ

**వరంగల్, అక్షిత బ్యూరో:**


ఆల్ ఇండియా చార్టెడ్ అకౌంటెంట్ ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ఓరుగల్లు ముద్దు బిడ్డఇటీవల ప్రకటించిన సీఏ ఇంటర్ ఫలితాలలో వరంగల్ జిల్లా రామన్నపేట కు చెందిన కల్వ శ్రీధర్ అనురాధ ల కూతురు కల్వ మహిత ఆల్ ఇండియా 39వ ర్యాంక్ సాధించి వరంగల్ కే గర్వ కారణంగా నిలిచిందనీమహిత తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఇష్టం తో కష్టపడి చదివిన మెరిట్ సాధించినందుకు మహిత కు పలువురు అభినందలు తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# అచ్ఛే దిన్, వికసిత భారత్ !




వాజ్‌పేయి ప్రధానిగా ఉండగా బిజెపి 2004 ఎన్నికల్లో ఇచ్చిన నినాదం 'వెలిగిపోతున్న భారత్'. తరువాత అదే బిజెపి 2014లో ముందుకు తెచ్చిన నినాదం 'అచ్ఛే దిన్', తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ డిసెంబరు రెండవ వారంలో 'వికసిత భారత్' ప్రభుత్వ సంకల్పమని ప్రకటించారు. మూడు నినాదాలకు తేడా ఉంది. మొదటిది తమ విఫలమైన పాలనను కప్పిపుచ్చుకొనేందుకు భారత్ వెలిగిపోతోంది అన్నారు. కాంగ్రెస్ పాలన మీద ధ్వజమెత్తేందుకు తాము అధికారానికి వస్తే అచ్ఛే దిన్ (మంచి రోజులు) తెస్తామని ఆశ చూపారు. పదేళ్ల తరువాత వాటి జాడ కనిపించటం లేదు. దీంతో మరో పాతికేళ్లలో 2047 నాటికి అభివృద్ధి చెందిన వికసిత భారత్‌గా దేశాన్ని మారుస్తామని నమ్మబలుకుతున్నారు.సంకీర్ణ ప్రభుత్వాలతో మూడు దశాబ్దాల కాలం వృధా అయిందని, పాలన లేకపోవటాన్ని, సంతుష్టీకరణ రాజ కీయాలను జనం చూశారని ప్రధాని నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. ఈ కారణంగానే బిజెపిని సహజ ఎంపికగా జనం పరిగణిస్తున్నారని, 2024లో తాము ఎవరి మీదా ఆధారపడని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని 'ఇండియా టుడే' మాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. పదేళ్ల క్రితంతో పోల్చితే ఇప్పుడు అన్ని రంగాలు మెరుగైన పని తీరు కనపరుస్తున్నాయని ఉద్ఘాటించారు. ఇలాంటి ముఖాముఖిలో మోడీ చెప్పింది రాసుకోవటం తప్ప విమర్శనాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉండదన్నది తెలిసిందే. 'మోడీ-హిజ్ మాస్టర్స్ వాయిస్' మీడియా ఆడుతున్న మైండ్ గేమ్‌లో ఇలాంటివి కొత్త కాదు. ఎప్పుడైనా విలేకర్ల సమావేశం పెట్టి ఎదురయ్యే ప్రశ్నలకు జవాబు చెబితే జనానికి నాణానికి మరోవైపు ఏముందో తెలుస్తుంది. 2014 ఎన్నికల సమయంలో సెలవిచ్చిన అచ్ఛే దిన్, నల్లధనం వెలికితీత, గుజరాత్ తరహా అభివృద్ధి వంటి అంశాలను ఏ మేరకు సాధించారో ఎక్కడా చెప్పటం లేదు. జనాలను మార్కెటింగ్ మాయాజాలంలో ముంచి తమ ఉత్పత్తులను అమ్ముకొనేందుకు వ్యాపార సంస్థలు విడుదల చేసే వాణిజ్య ప్రకటనల గురించి తెలిసిందే. దేశంలో పలు పార్టీలు ఇప్పుడు ఇస్తున్న నినాదాలు, చేసే ప్రసంగాలు, ప్రదర్శించే హావభావాల వెనుక అలాంటి మార్కెటింగ్ నిపుణులు ఉన్నారన్నది బహిరంగ రహస్యం. గతంలో ప్రజా ఉద్యమాల నుంచి నినాదాలు పుట్టేవి. ఇప్పుడు అనేక పార్టీలకు వాటితో పనిలేదు.వాజ్‌పేయి ప్రధానిగా ఉండగా బిజెపి 2004 ఎన్నికల్లో ఇచ్చిన నినాదం "వెలిగిపోతున్న భారత్". తరువాత అదే బిజెపి 2014లో ముందుకు తెచ్చిన నినాదం "అచ్ఛే దిన్", తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ డిసెంబరు రెండవ వారంలో "వికసిత భారత్" ప్రభుత్వ సంకల్పమని ప్రకటించారు. 2024లో ఎన్నికల్లోపు ఎలాంటి అనూహ్య ఉదంతాలు జరగక లేదా జరపకపోతే దాన్నే బిజెపి స్వీకరించి ఎన్నికల గోదాలోకి దిగనుంది. మూడు నినాదాలకు తేడా ఉంది. మొదటిది తమ విఫలమైన పాలనను కప్పిపుచ్చుకొనేందుకు భారత్ వెలిగిపోతోంది అన్నారు. కాంగ్రెస్ పాలన మీద ధ్వజమెత్తేందుకు తాము అధికారానికి వస్తే అచ్ఛే దిన్ (మంచి రోజులు) తెస్తామని ఆశ చూపారు. పదేళ్ల తరువాత వాటి జాడ కనిపించటం లేదు. దీంతో మరో పాతికేళ్లలో 2047 నాటికి అభివృద్ధి చెందిన వికసిత భారత్‌గా దేశాన్ని మారుస్తామని నమ్మబలుకుతున్నారు. వికసిత భారత్ 2047 రోడ్ మాప్ ప్రకారం ఆ సంవత్సరానికి మన దేశం అభివృద్ధి చెందిన జాబితాలో చేరుతుందని చెబుతున్న దాన్ని జనం నమ్మేదెలా? అభివృద్ధి లక్షణాలలో అధిక తలసరి రాబడి ఒకటి. దాన్లో ఇప్పుడు మనం ఎక్కడున్నాం? ప్రపంచబ్యాంకు రూపొందించిన అట్లాస్ పద్ధతి ప్రకారం 2022 సంవత్సర వివరాల మేరకు 190 దేశాల జాబితాలో జిఎన్ఐ తలసరి ఆదాయంలో ముందున్న తొలి 59 దేశాల్లో రెండవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాకే చోటు లేదు. ఎగువ మధ్య తరగతి ఆదాయ జాబితాలో రెండవదిగా, మొత్తం దేశాలలో 61వ స్థానంలో ఉంది. మన దేశం దిగువ మధ్య తరగతి జాబితాలో 26వ స్థానంలో మొత్తం దేశాల్లో 140వదిగా ఉంది. సంకీర్ణ ప్రభుత్వాలతో దేశం వెనుకబడిందని మోడీ అన్నారు. జనానికి సమాచారం అందుబాటులో ఉన్నా చూసే ఓపిక, ఆసక్తి కూడా లేని బలహీనతను పాలకులు సొమ్ము చేసుకుంటున్నారు. సంకీర్ణ ప్రభుత్వం ఉన్న 2004లో భారత జిఎన్ఐ 600 డాలర్లు 2013 నాటికి 1,500కు చేరింది. వార్షిక సగటు రేటు 11.48 శాతం. కాగా స్థిరమైన, స్పష్టమైన విధానాలు అమలు జరిపినట్లు చెప్పుకున్న నరేంద్ర మోడీ పాలనలో 2022 నాటికి అది 2,380 డాలర్లకు, వార్షిక వృద్ధి రేటు 5.44 శాతమే పెరిగింది. సంతోష సూచికలో 146 దేశాలకు గాను మనదేశం 137వ స్థానంలో ఉంది. కొంత మంది అంగీకరించినా లేకున్నా మన కంటే ఎగువన చైనా 82, నేపాల్ 85, బంగ్లాదేశ్ 99, పాకిస్తాన్ 103, శ్రీలంక 126వ స్థానాల్లో ఉన్నాయి. అయినప్పటికీ భారత్‌ను వికసింప చేస్తామని చెప్పటం నరేంద్ర మోడీకే చెల్లింది.భారత్ అప్పుల పాలు కానుందని సరిగ్గా వికసిత భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సమయంలోనే అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) రూపొందించిన నివేదిక హెచ్చరించింది. ప్రపంచంలో మన దేశ స్థానం గురించి వివిధ సంస్థలు వెల్లడిస్తున్న సూచికలను అధికార బిజెపి, అది నడుపుతున్న కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించదు. తప్పుల తడకలని, వారికి లెక్కలు వేయటం రాదని బుకాయించటం తెలిసిందే. పోనీ వారు నమ్మే వేదగణితం ప్రకారం మనం నిజంగా ఎక్కడున్నామో, ఎలా ఉన్నామో ఎప్పుడైనా చెప్పారా? ఇప్పుడు ఐఎంఎఫ్ చెప్పిందాన్ని కూడా తాము అంగీకరించటం లేదని, అవన్నీ ఊహాగానాలు తప్ప వాస్తవం కాదని కేంద్ర ప్రభుత్వం గింజుకుంది. నెరవేరని ఐదు లక్షల కోట్ల డాలర్ల జిడిపి కబుర్లు కూడా ఊహాగానమే. వర్తమాన వికసిత భారత్ కూడా అదే, వాస్తవం కాదు. వికసిత భారత్, తమ విజయం నల్లేరు మీద బండిలా సాగుతుందని చెప్పుకుంటున్న పూర్వరంగంలో ఐఎంఎఫ్ విశ్లేషణ గొంతులో పచ్చి వెలక్కాయ వంటిదే. ఇంతకీ అదేమి చెప్పింది? ప్రతికూల దెబ్బలు తగిలితే 2028 నాటికి జిడిపి ఎంత ఉంటుందో ప్రభుత్వ అప్పు అంతకు (వంద శాతం) చేరుతుందని హెచ్చరించింది.

## దూకుడు పెంచిన జూలాజికల్ సర్వే.. ఆమె వల్లనే



కొన్ని రంగాల్లో ఇంకా పురుషాధిక్యమే కనిపిస్తున్నది. అక్కడ నెగ్గుకురావడం మహిళలకు అంత సులువు కాదనే అభిప్రాయం ఇందుకు కారణం కావచ్చు. అలాంటిదే జంతుశాస్త్రం కూడా. బెంగాలీ మహిళ ధృతి బెనర్జీకి మొదటినుంచీ జువాలజీ అంటే ఇష్టం. ఆ మక్కువతోనే ఉన్నత చదువులు చదివారు. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో చేరారు. ఆ సంస్థ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. మన దేశంలో జీవశాస్త్రం పట్ల అవగాహన, కొత్త జాతులను కనుగొనే ప్రయత్నం చాలా తక్కువ. ఎప్పుడో బ్రిటిష్ హయాంలో గుర్తించిన జీవజాతులే ఇప్పటికీ ప్రామాణికం. ఈ పద్ధతి మార్చాలనుకున్నారు ధృతి. ఈ రంగంలో పరిశోధన కోసం ప్రభుత్వం నుంచి తగినన్ని నిధులు రాబట్టగలిగారు. తన శాఖ ద్వారా ఎన్నో కొత్త జాతులు కనుగొన్నారు. తనే ఓ ఆరు అరుదైన జీవజాతులను గుర్తించారు. ధృతి నేతృత్వంలో దూకుడు పెంచిన జూలాజికల్ సర్వే, గత ఏడాది ఏకంగా నేషనల్ హిస్టరీ మ్యూజియం- లండన్‌తో పరిశోధనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. 'మనతో పనిచేసే వారిని గౌరవంగా చూసినప్పుడు.. నాయకత్వంలో అద్భుతాలు చేయగలం' అని నమ్ముతారు ధృతి. అది నిజమని నిరూపిస్తున్నారు కూడా!

## బిగ్"సి'లో సంక్రాంతి ఆఫర్లు

హైదరాబాద్,

ప్రముఖ మొబైల్ విక్రయ సంస్థ బిగ్"సి'..సంక్రాంతి పండుగ ఆఫర్లు ప్రకటించింది. వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లు అందించడానికి సంస్థ ఎల్లప్పుడూ ముందుంటదని, ఈ పండుగ సందర్భంగా షోరూంలో మొబైల్ కొనుగోలు చేసినవారికి రూ.3 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్‌తోపాటు రూ.4,999 విలువ కలిగిన స్మార్ట్‌వాచ్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు బిగ్"సి' ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి తెలిపారు. వీటితోపాటు స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై రూ.1,10,000 విలువైన హెల్త్‌కేర్‌కు సంబంధించిన ప్రయోజనాలు కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చిన వివో ఎక్స్100 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌తోపాటు రెడ్‌మీ నోట్ 13 సిరీస్ ఫోన్లు కూడా తమ స్టోర్లలో కూడా అందుబాటులో ఉంచామని ఆయన పేర్కొన్నారు.




# ఓ సంస్థ మోసం చేస్తే మాకు మరో దారి దొరికింది.. ఇది కీర్తి సక్సెస్ స్టోరీ

**మూలాలు గ్రామీణమే అయినా.. తల్లిదండ్రుల ఉద్యోగాలతో ఆమె విదేశాల బాటపట్టారు. నైజీరియాలో స్థిరపడ్డారు. కన్నతల్లి అస్వస్థత భారతదేశానికి రప్పించింది. ఈ పదేండ్ల ప్రయాణంలో ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ ఓ ఇరవై మందికి ఉపాధినిచ్చే స్థాయికి చేరుకొన్నారు. మార్కెట్‌లోని ఉత్పత్తులకు దీటుగా.. సొంత బ్రాండింగ్‌తో దూసుకెళ్తున్న చెక్ ఆర్గానిక్స్ ఫౌండర్ చికోటి కీర్తి స్టార్టప్ స్టోరీ..**

నా మూలాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్నాయి. నైజీరియాలో నాన్న మెకానికల్ ఇంజినీర్‌గా చేసేవారు. దీంతో మేమంతా హైదరాబాద్‌లో ఉండాల్సి వచ్చింది. మా పెంపకం కోసం అమ్మ ఉస్మానియా దవాఖానలో నర్సు ఉద్యోగానికి రాజీనామా చేశారు. నేను బీఎస్సీ చదివాను. కొంతకాలం కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించాను. మేం తరచూ నైజీరియా వెళ్లేవాళ్లం. అనుకోకుండా, అక్కడ స్థిరపడిన తెలుగు వ్యక్తితోనే నా వివాహం జరిగింది. నా బిడ్డ భారతదేశంలోనే పుట్టాలనే సంకల్పంతో మొదటి డెలివరీ కోసం భారత్ వచ్చి వెళ్లాను. రెండో బిడ్డకు జన్మనిచ్చే సమయానికి అనుకోని అవాంతరాలు ఎదురయ్యాయి.నైజీరియాలో మలేరియా అతిపెద్ద సమస్య. అమ్మ మలేరియా బారినపడింది. ఆ వ్యాధి మెదడు వరకూ సోకింది. తను కోమాలోకి వెళ్లడంతో నైజీరియాలో ఉండలేకపోయాను. అమ్మను తీసుకుని హైదరాబాద్ వచ్చేశాను. ఇక్కడికి వచ్చాక, సహజసిద్ధంగా దొరికే తొగరు పండులోని అద్భుతమైన ఔషధగుణాల కారణంగా అమ్మ కోలుకున్నది. తనే నా డెలివరీ చేసింది. ఆ ఆనందం ఎంతోకాలం నిలబడలేదు. పసికందుకు డౌన్ సిండ్రోమ్ అని తేలింది. చాలా బలహీనంగా ఉండేవాడు. నెలలు గడిచినా అదే పరిస్థితి. దీంతో అమ్మ దేవుడి మీద భారం వేసి.. నోరి పండు రసాన్ని పట్టించేది. దీంతో బాబు బరువు పెరిగాడు. రోగ తీవ్రత తగ్గింది.ప్రతి మనిషి జీవితంలోనూ సవాళ్లు ఉంటాయి. మహిళ జీవితంలో మరీ ఎక్కువ. ఆ అవరోధాల్ని ధైర్యంగా తట్టుకోవాలి. ప్రతి సమస్యనూ ఓ అవకాశంగా మార్చుకోవాలి. వ్యాపారం ప్రారంభించాలి అనుకున్నప్పుడు లోతైన పరిశోధన చేయాలి. నిపుణులతో మాట్లాడాలి. ఇంకొకరి మీద ఆధారపడటం మంచిది కాదు. ఇది నా స్వానుభవంతో చెబుతున్న విషయం.

## ఔషధమే వ్యాపారం

మొదట్లో ఎవరు చెప్పినా నమ్మకం కలిగేది కాదు. అనుభవంలోకి వచ్చాకే.. తొగరు పండు ఔషధ లక్షణాలు తెలిసొచ్చాయి. స్వయంగా అనేక పరిశోధనలు చేశాను. న్యూట్రిషనిస్టులు, ఫుడ్ సైంటిస్టులతో మాట్లాడాను. అంతలోనే నాన్న కూడా ఇండియా వచ్చేశారు. జనగామ సమీపంలో వ్యవసాయ భూమి కొనితొగరు పండ్ల సాగు మొదలుపెట్టారు. రసాయన ఎరువులు వాడేవాళ్లం కాదు. అన్ని పనులూ మేమే చేసుకునేవాళ్లం.కానీ, ఓ సంస్థ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక పోయింది. గిట్టుబాటు ధర అందించలేదు. ఆ నష్టాన్ని భరించ లేక.. మేమే మార్కెటింగ్ చేయడం ఆరంభించాం. తొగరు పండ్ల జ్యూస్, నూనె, షాంపూ, సబ్బు, మాయిశ్చరైజర్, పెయిన్ బామ్.. ఇలా అనేక ఉత్పత్తులు అందిస్తున్నాను. ప్రవాసులు భారతదేశానికి వచ్చినప్పుడు ఎంతైనా ఖర్చుచేస్తారు. కానీ ఇక్కడ రూపాయి కూడా సంపాదించలేరు. మళ్లీ విదేశాలకు వెళ్లాకే ఆర్జన మొదలవుతుంది. పట్టుదల ఉంటే, స్థానిక మార్కెట్‌ను అర్థం చేసుకోగలిగితే భారత్‌లోనూ వ్యాపారం చేయవచ్చు. లాభాలు సంపాదించవచ్చు. అందుకు నా జీవితమే ఒక ఉదాహరణ.

## కోవే.. పరిచయం

నైజీరియా నుంచి తిరిగివచ్చిన తర్వాత కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఆంత్రప్రెన్యూర్ (కోవే)తో పరిచయమైంది. ఆ అనుబంధమే నా వ్యాపారాన్ని వినూత్నంగా తీర్చిదిద్దింది. భారతీయ మార్కెట్ తీరుతెన్నులు, వ్యాపార స్థితిగతులు, ఆర్గానిక్ ఉత్పత్తులు.. తదితర అంశాలపై అవగాహన కల్పించింది. రెండు వారాల ప్రత్యేక శిక్షణ ఫలితంగా బ్రాండింగ్‌లో, మార్కెటింగ్‌లో మెలకువలు తెలిశాయి. ఆ అనుభవంతో అమ్మకాలను పెంచుకున్నాను. ఆన్‌లైన్ వేదికగా అంతర్జాతీయ స్థాయిలో విక్రయాలు జరుపుతున్నాను. అమెరికా, నైజీరియాతోపాటు అనేక దేశాలకు మా ఉత్పత్తులు ఎగుమతి చేస్తున్నాం. %ఎష్ట్రవనిశీతీస్త్రుఅఐఎం.ఎశీఎ% ద్వారా ఆన్‌లైన్‌లో అమ్మకాలు జరుగుతున్నాయి. ఇంటి వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నవారూ ఉన్నారు.



# మారుతుందా.. మగ బుద్ధి!



అనుమానం పెనుభూతం. దానికి వయసుతో సంబంధం లేదు. బుద్ధితో కానీ, బంధంతో కానీ పన్లేదు. ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాడు గుజరాత్‌లోని జుహాపురాకు చెందిన ఓ వయోధికుడు. ఈ పెద్దాయనకు డబ్బు ఏండ్లు వచ్చాయి. వ్యాపారం నుంచి రిటైర్ అయిపోయి.. కృష్ణా రామా అనుకునే సమయంలో భార్యతో విభేదాలు మొదలయ్యాయి. చిలకాగోరింకలు కాస్తా ఉప్పూనిప్పులా మారిపోయారు. వ్యవహారం విడాకుల వరకూ వెళ్లింది.డైవోర్స్ సంగతి తేలేదాకా, విడివిడిగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఓ రోజు భార్య తన సొంత కారును గ్యారేజ్‌కు తీసుకువెళ్లింది. ఆ బండిలో జీపీఎస్ డివైజ్ ఉన్నట్టు గుర్తించాడు మెకానిక్. ఆ విషయం ఆమెకు చెప్పాడు. ఇది తన భర్త పనే అని గ్రహించడానికి, ఆ ఇల్లాలికి ఎక్కువ సమయం పట్టలేదు. వెంటనే మొగుడి మీద సైబర్ కేస్ పెట్టింది. పోలీసుల విచారణలో కూడా ఇది ఆ చాదస్తపు భర్త చర్యే అని తేలింది. తన భార్యకు అక్రమ సంబంధం ఉందేమో అనే అనుమానంతో.. ఆమె ప్రతి కదలికనూ కనిపెట్టడానికి ఈ చర్యకు పాల్పడ్డాడు. పెద్దాయన తన తప్పును బుద్ధిగా ఒప్పుకొన్నా, కేసు తప్పలేదు. శిక్షా తప్పకపోవచ్చు!

## గుండెపోటు రాకుండా ఉండాలంటే.. ఈ 2 లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

గుండెపోటుతో అర్ధంతరంగా తనువు చాలిస్తున్నవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. కదలికలు లేని జీవనశైలి, పోషకాలు కరువైన ఆహారం ఇందుకు ముఖ్యకారణాలు. వాటి విషయంలో జాగ్రత్త పడుతూనే మరో రెండు అంశాల మీద కూడా దృష్టి సారించాలని సూచిస్తున్నారు నిపుణులు. అవే.. అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్. ఈ విషయాన్ని నిర్ధరించేందుకు ఇంగ్లండ్ శాస్త్రవేత్తలు ఓ సర్వే చేపట్టారు. ఇందుకోసం లక్షమంది ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. చెడు కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు బాధితులు త్వరగా గుండె జబ్బుకు లోనయ్యే ప్రమాదం ఉన్నట్టు తేలింది. అందులోనూ యాభై అయిదేండ్లకు మునుపే ఈ రెండు లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదని హెచ్చరించారు.



# ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలి- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఖమ్మం నగర పరిధిలో విలువైన ప్రభుత్వ స్థలాల రక్షణకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు.గురువారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, పోలీసు మున్సిపల్ నీటిపారుదల రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో ప్రభుత్వ స్థలాల రక్షణా చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి పనులకు ప్రభుత్వ స్థలాల ఆవశ్యకత ఎంతో వుందన్నారు.ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై వుందన్నారు. ఖమ్మం నగర పరిధిలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఖమ్మం మున్సిపల్ కమీషనర్ చైర్మన్‌గా ఖమ్మం ఆర్డీఓ మెంబర్ కన్వీనర్‌గా నగర ఏసిపి ఖమ్మం అర్బన్ తహశీల్దార్ నగరపాలక సంస్థ ఉప నగర ప్రణాళిక అధికారి సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నగరంలో క్షేత్ర పరిధిలో క్రియాశీలకంగా ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు 4 భూ రక్షణా బృందాలను రెవెన్యూ, పోలీస్ నీటిపారుదల మున్సిపల్ శాఖల అధికారులతో ఏర్పాటు చేశామన్నారు.భూరక్షణ బృందాలు ప్రభుత్వ విలువైన భూములను గుర్తించి రెగ్యులర్‌గా ఆయా భూములను తణిఖీ చేస్తూ వాటి రక్షణ ఆక్రమణలు కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ సిసిటివి కెమెరాలు ప్రభుత్వ స్థలాలు సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజావసరాలకు ప్లాంటేషన్ పార్కులు ఆట మైదానాలు పార్కింగ్ తదితరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలపై అనుమతి లేని కట్టడాలను గుర్తించి తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలన్నారు.ఆక్రమ ఇంటి నెంబర్ల కేటాయింపు రద్దుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత స్థలాలు మోసపూరిత రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయాలన్నారు.ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలన్నారు. నగర పరిధి సుమారు 95 చదరపు కిలోమీటర్లు వున్నట్లు ఏర్పాటు చేసిన 4 బృందాలకు ప్రదేశాల కేటాయింపు చేసి వారికి రక్షణ బాధ్యతలు అప్పగించాలన్నారు. ప్రభుత్వం అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాలు 2, జూన్ 2020 కు పూర్వం నుండి నివాసమున్న పేదలకు 125 గజాల లోపు ఉచితంగా రిజిస్ట్రేషన్‌కు జీవో 58 ద్వారా 125 గజాలకు పైగా వున్న వాటికి కనీస మార్కెట్ రేటుకు హక్కుదార్లుగా జీవో 59 ద్వారా అవకాశం కల్పించిందన్నారు. ఇందులో భాగంగా జివో 58 క్రింద నగర పరిధిలో 6288 దరఖాస్తులు రాగా 1056 దరఖాస్తులు ఆమోదించినట్లు జివో 59 క్రింద 367 దరఖాస్తులు రాగా 67 దరఖాస్తులు ఆమోదించినట్లు ఆయన తెలిపారు.ఎలాంటి కట్టడాలు లేకున్నా ఖాళీ ప్రభుత్వ స్థలాలను జివో 58 59 ల క్రింద క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులన్నింటిని అధికారులు క్షేత్ర పరిశీలన అనంతరం తిరస్కరించడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఆక్రమణలో వున్న ప్రభుత్వ స్థలాలను అర్హులకు అందజేసి ఇకముందు ప్రభుత్వ స్థలాల ఆక్రమణ జరగకుండా ఉండాలనే సదుద్దేశంతో జివో 58, 59 లను అమలు చేసిందన్నారు.ఇట్టి జీవోల ద్వారా సమర్పించిన దరఖాస్తుల్లో తిరస్కరణకు గురయిన దరఖాస్తులకు సంబంధించిన ఖాళీ స్థలాలను ఇక ముందు ఆక్రమణలు కాకుండా స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ సిసి కెమోరాల ఏర్పాటు చేసి రెగ్యులర్‌గా అధికారులు తణిఖీలు చేయాలన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు వారి ఆధీనంలోని భూముల డాటాబేస్‌ను అందించాలని ఎక్కడ్కైనా అన్యాక్రాంతం అయితే వెంటనే పోలీసు వారితో పాటు రెవెన్యూ మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు చేస్తే భవిష్యత్తులో క్రమబద్ధీకరణ చేస్తారనే భావనతో కొందరు అమాయకులను ఉసిగొల్పి ఆక్రమణలు చేయిస్తారని ఇట్టి వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బ్కెండోవర్ చేయాలని ఒకటికి పలు మార్లు చేసిన వారిపై షీట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణలపై ఫిర్యాదుకు జిల్లా కంట్రోల్ రూమ్ నెం. 1077 9063211298 కు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖలన్నీ టీమ్ స్పిరిట్‌తో కలిసికట్టుగా పనిచేయాలని, సమన్వయంతో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నందున ప్రభుత్వం ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా చర్యలకు ఆదేశించినందున జిల్లాలో సమిష్టిగా పనిచేసి ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ ఖమ్మం ఆర్డీఓ జి.గణేష్ ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్ రెవెన్యూ పోలీసు నగరపాలక ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వీటి పాలెం, జంకుతండాలో నీటి ఎద్దడి నివారించాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం ఉమ్మడి వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని నూతన జంకు తండా గ్రామపంచాయతీలోని రాజీవ్ నగర్ కాలనీ, జంగాల కాలనీలలో సుమారు 1000 కుటుంబాలు పైగా నివసిస్తున్నాయని ప్రభుత్వాలు, పాలకులు మారిన మంచినీటి సమస్య పరిష్కారం కావడం లేదని గ్రామస్థులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కు గురువారం వినతిపత్రం సమర్పించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందిస్తామని స్థానిక ప్రజాప్రతినిధులు, పాలకులు హామీ ఇచ్చారు. గ్రామంలో పైపులైన్లు వేసి నల్లాలు బిగించారని అయినా ఇంటింటికి మంచినీరు అందడం లేదని ల్గుక్కెడు మంచినీటి కోసం గ్రామ ప్రజలు దూరపు ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉన్నదన్నారు. గ్రామంలో ఉన్న వారందరూ కడుపేదరికంతో ఉన్నారని మంచినీటి కోసం కూలి పనులను వదిలేసి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుందని గ్రామాలలో నెలకొన్న మంచినీటి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుని దాహార్తి తీర్చాలని కోరారు.గ్రామ ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఎలాగైనా మంచినీటి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.ప్రజల కష్టాలు తెలిసిన వారిగా శాసనసభ్యులుగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందని మంచినీటి కష్టాలను తీర్చాలని కోరారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీంద్రారెడ్డి, మాజి సర్పంచ్ భిమ్లానాయక, నాయకులు ఎండి. ఉమర్, వజీర్ ఖాన్, వసీం, గడ్డం షరీఫ్ లు పాల్గొన్నారు.

# లక్పతి నాయక్ సేవలు విశిష్టం..బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ విద్యా వ్యవస్థ మనుగడ కొరకు విశేషంగా కృషిచేసిన లక్పతి నాయక్ ప్రజల మనుషులలో ఎల్లప్పుడు జీవించే ఉంటాడని, ఆయన పేరుతో ట్రస్టు ఏర్పాటు అభినందనీయమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిరుపేద విద్యార్థుల విద్యా నైపుణ్యాలు పెంపొందించుటకు కుటుంబ సభ్యులు లకపతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. మిర్యాలగూడ త్రిపురారం మండలాల పరిధిలోని పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించి ప్రోత్సాహకాలు ట్రస్టు ద్వారా అందించనున్నామని ట్రస్టు సభ్యులు అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎం.బాలాజీనాయక్, లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు గోపీనాథ్, సభ్యులు డాకు నాయక్, అజయ్, విజయ్, జీవన్, పద్మ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 3 న ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బిజెపి- ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం విద్యారంగంపై నయా మనువాద, నయా ఉదారవాద దాడులను పది సంవత్సరాలుగా అమలు చేస్తూన్నదని .భారతదేశంలో చారిత్రకంగా అణిచివేతకు, దోపిడీకి గురైన వర్గాలకు ఇంతకుముందున్న కొద్దిపాటి అవకాశాలను కూడా కాలరాస్తున్నదని 2020లో తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ఈ ప్రగతి నిరోధక విధానాలకు పరాకాష్ట అని. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ విధానాన్ని పార్లమెంటులో కూడా చర్చించకుండా,రాష్ట్రాలతో చర్చించకుండా దేశ ప్రజల మీద రుద్దడంలో రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాలను తుంగలో తొక్కిందని వేరే చెప్పనవసరం లేదని. హక్కులు లేని బాధ్యతలు వర్ణ సిద్ధాంతానికి, రాజరికపు భావజాలానికి సంకేతమని అఖిల భారత రైతు - కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు, పిడిఎస్ యు రాష్ట్ర బాధ్యులు ఇందూరు సాగర్, జిల్లా కార్యదర్శి పోలె పవన్, అన్నారు.మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యావిధానం - 2020 ఉపసంహరించుకోవలని పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్డు అదుపు లేని విద్య వ్యాపారీకరణ, విద్యా ప్రైవేటీకరణ,విద్యా కార్పోరేటికరణని అమలు చేయడం మోడీ ప్రభుత్వం చేస్తున్నదన్నారు. ఇందులోభాగంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లు, స్టైఫండ్లు ఆపివేశారని ఎయిడెడ్ కాలేజీలకు, పాఠశాలకు ప్రభుత్వ నిధులను ఆపివేశారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు మెజారిటీ మత ఉన్మాద విద్యాసంస్థలకు 'ప్రభుత్వ- దాతృత్వ- భాగస్వామ్యం' పేరుతో ప్రభుత్వ నిధులను కేటాయించడం జరుగుతున్న దని, విద్యా రంగంలో వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వం పనిచేయడం చేస్తుదన్నారు. చరిత్రను, సామాజిక శాస్త్రాలను వక్రీకరించడం, ప్రకృతి శాస్త్రాలలో శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే పాఠాలను





తొలగించారని అలాగే పరిపాలన యంత్రాంగం ద్వారా కుల, మత, వర్గ ఆధిపత్యాల భావజాలాన్ని , అలాగే భాష లింగ ఆధిపత్యాలను ప్రవేశపెట్టి దేశంలోని వైవిధ్యభరిత, భిన్నమైన తాత్విక, మతవిశ్వాసాలను అంతం చేసి ఏకశిలా సదృశ్యమైన హిందుత్వ మతోన్మాదాన్ని రెచ్చగొడ్తున్నారన్నారు. కాలేజీలలో, యూనివర్సిటీలలో పరిశోధనా సంస్థలలో స్వయం ప్రతిపత్తిని తొలగించి, విద్యార్థుల, ఉపాధ్యాయుల, అధ్యాపకుల, ప్రజాస్వామిక హక్కులను కాలరాచి వేయడం కొనసాగుతున్నదని దుయ్యబట్టారు.విశ్వవిద్యాలయాలలో బోర్డ్ ఆఫ్ గవర్నర్లు, ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్, పాఠశాల విద్యలో వాలంటీర్లు, కౌన్సిలర్ల పేరు మీద సంఘ పరివార్ కార్యకర్తలని చొప్పించడానికి ప్రాతిపదికలుగా మారుతున్నాయన్నారు. విద్యారంగంలో అమలు జరుగుతున్న ఫాసిస్ట్ దాడులకు అడ్డుకట్టలు వేయడానికి ఫిబ్రవరి 1నుండి 3 వరకు న్యూ ఢిల్లీలో అఖిలభారత నిరసన ర్యాలీ జరగబోతున్నదని, 3న జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో మహాధర్నా ఉంటుందని. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు కె.మురళి, ఎస్ ప్రశాంత్, ఆర్.రాజు, డి.సుధాకర్, ఐ.మధు, రత్నాకర్, రాంబాబు, నరేష్,వీరబాబు పాల్గొన్నారు.

# జనగామ మున్సిపల్ పరిధిలో ఇంటి పనులను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని: అదనపు కలెక్టర్...

**జనగామ జిల్లా, అక్షిత ప్రతినిధి:**







జనగామ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఇంటిపన్నులను సకాలంలో వసూళ్ళు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి, నిర్ధేశించి టార్గెట్‌ను అదిగమించాలని అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్ బిల్లు కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఉదయం 6.15 గంటలకు మున్సిపల్ పరిధిలోని 17.18.19.26.28 వార్డులలో నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున, ఇంచార్జి కమీషనర్ చంద్రమౌళి లతో కలిసి అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వార్డులలో కలియతిరి గి , కాలనీ వాసులను పారిశుద్ధ్య పనుల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధులకు సమయానికి హాజరు కావాలని, చెత్త సేకరణంలో తడి, పొడి చెత్తను వేరు వేరు గా చేయాలని సూచించారు. పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలన్నారు. విధులు నిర్వహించు సిబ్బందితో చర్చించి దిశనిర్ధేశము చేశారు. వార్డులలో శానిటేషన్ పనులకు సంబందించి ఫిర్యాదుల రిజిష్టరును తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఇంటి పన్ను వసూళ్ళలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు , వార్డులలో శానిటేషన్ పనులలో ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆయన తెలిపారు. వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణను మరోమారు ఆకస్మికంగా తనిఖీ చేస్తానని అదనపు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్స్ గడువు జనవరి 31వరకు పెంపు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ 2023-24సంవత్సరానికి గాను కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ లో మూడు సంవత్సరాల డిగ్రీ బిఏ, బికాం, బీఎస్సీలలో అడ్మిషన్స్ పొందుటకు గడువు ఈ నెల 31వరకు పొడిగించినట్లు, దరఖాస్తు చేసుకోవచ్చని కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్( లేర్నర్ సపోర్ట్ సెంటర్) కో- ఆర్డినేటర్ ఎన్.కోటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్ గాని, పాలిటెక్నిక్ డిప్లమా గాని, రెండు సంవత్సరాల ఐటిఐ పూర్తి చేసిన వారు డిగ్రీ ప్రవేశాలకు అర్హులని వివరించారు. పూర్తి వివరాల కోసం డా.బిఅర్. అంబేద్కర్ స్టడీ సెంటర్ ను లేదా నెంబర్ 7382929640 ను సంప్రదించాలన్నారు.

# తాటిచెట్టు నుండి కింద పడి తీవ్రంగా గాయపడ్డ గీత కార్మికుడు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ గ్రామానికి చెందిన నర్సింగుల సోమయ్య తన వృత్తిలో భాగంగా కల్లుగీయుటకై తాటి చెట్టు ఎక్కుతుండగా ఈ నెల గురువారం సాయంత్రం సుమారు ఐదున్నర గంటల ప్రాంతంలో జారి కింద పడిపోగా తీవ్ర దెబ్బలు తగిలాయి. దవడ ఎముకలు విరిగిపోయినవి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నిరుపేద కల్లుగీత కార్మికుడిని ఆదుకోవాలని తక్షణమే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ వెంకన్న, స్థానిక కల్లుగీత కార్మిక సంఘం నాయకులు గబ్బిలాల సోమయ్య, గుండు నాగయ్య, గజ్జి శేఖర్, గోవుల రామయ్య పరామర్శించారు.

# జీవన్ దాస్ పథకం ద్వారా ఓ వృద్ధుడికి ప్రాణదానం

## -మూత్రపిండ మార్పిడి చేయించుకొని ఏండ్లపాటు ఆరోగ్యంగా జీవించవచ్చు

## -విలేకరుల సమావేశంలో మలక్పేట యశోద వైద్యులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

జీవన్ దాస్ పథకం ద్వారా మూత్రపిండ మార్పిడి చేయించుకున్న వృద్ధుడు ఏండ్లపాటు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా జీవిస్తున్నట్లు మలక్పేట యశోద ఆసుపత్రి నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శశికిరణ్, యూనిట్ హెడ్ శ్రీనివాస్ చిదుర లు తెలిపారు.మూత్రపిండ మార్పిడి చేయించుకున్న రోగి భద్రారెడ్డి తో గురువారం తిరుమల గ్రాండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన భద్రారెడ్డి 2014లో యశోద ఆసుపత్రికి మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ వచ్చినట్లు తెలిపారు.భద్రారెడ్డిని పరీక్షించిన యశోద వైద్యులు ఆయనకు ఏమో డయాలసిస్ చేశారు. ఆయన ఎక్కాట్ పలమనేరి ఎడిమాకు సంబంధించిన సమస్యతో బాధపడుతూ ఇన్ పేషంట్ కేర్ అవసరమయింది దీంతో మూత్రపిండం మార్పిడి చేయించుకోమని యశోద వైద్య బృందం ఆయనకు సూచించగా జీవన్ దాస్ కార్యక్రమం ద్వారా మూత్రపిండాలను దానం చేసే దాతల కోసం రిజిస్టర్ చేసుకున్నారు. 2015లో ఆయనకు ఓ దాత ద్వారా మూత్రపిండం లభించగా యశోద వైద్య బృందం అత్యాధునిక విధానాల్లో శాస్త్ర చికిత్స చేసి ఆయనకు మూత్రపిండం మార్పిడి చేశారు.నాటి నుంచి నేటి వరకు ఆయన తన దైనందిన కార్యక్రమాలతో పాటు వ్యవసాయం చేసుకుంటూ ఆర్థికంగా ఎంతో మెరుగుపడ్డారనీ వివరించారు.డయాలసిస్ ద్వారా అనేక రకాల ఇబ్బందులు ఉండడంతో ఇలాంటి స్థితిలో ఉన్న రోగులకు కిడ్నీ మార్పిడి చేయడం చాలా మంచి చికిత్స అని దీంతో రోగులు పునర్జన్మ పొంది పూర్వంలా సాధారణమైన ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందుతారని అందుకు ఉదాహరణ భద్రారెడ్డి అని అన్నారు. యశోద ఆసుపత్రి ఇలాంటి రోగులకు ఇప్పుడు అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన చికిత్స తక్కువ ఖర్చులో అందుబాటులో ఉంచిందన్నారు. యశోద ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు యశోద ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యధికమైన వైద్య సేవలకు ఈ కేసు చక్కటి ఉదాహరణ అన్నారు.హైదరాబాద్ మలక్పేట యశోద ఆసుపత్రిలో మాత్రమే కాకుండా యశోద ఆసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యధిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని నిపుణులైన యశోద వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్ట తరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సమావేశంలో రోగి భద్రారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ ఏ వాసు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## రాహుల్ గాంధీ యాత్రకు సంఘీభావం తెలిపి తన వాహనానికి స్టిక్కర్ అతికించిన ఎమ్మెల్యే వీరేశం




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**




ఈ నెల 14న భారతదేశంలో మరో మహా యాత్రకు రాహుల్ గాంధీ శ్రీకారం చుడుతున్నారు. గాయపడ్డ మణిపూర్ నుండి ముంబై వరకు భారత్ జోడో న్యాయ్ యాత్రకు సిద్ధమవుతున్నారు. నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా నాయకుడి యాత్రకు సంఘీభావాన్ని సింబాలిక్ గా తెలిపేందుకు యాత్ర పోస్టర్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వయంగా తాన వాహనానికి అతికించారు..

## బావిలో పడి యువకుడి మృతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం గ్రామశివారులో బావిలో పడి కుంటిగోర్ల రమేష్ (40) బుధవారం రాత్రి బావిలో పడి మరణించారు. గ్రామ శివారులో గల భావి ఒడ్డున కూర్చొని బుధవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో మద్యం తాగుతూ ఉండగా అతని మొబైల్ ఫోన్ కింద పడడంతో అది తీసుకోవడాని కిప్ ప్రయత్నించి ప్రమాదవశాత్తు జారీ బావిలో పడి చనిపోయినాడని పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటన ప్రదేశాన్ని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ డి.నర్సింహులు సందర్శించి పరిశీలించారు. కుటుంసభ్యుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించండి..!

**మాజీమంత్రి హరీష్ రావును**

**కలిసిన చింతల యాదగిరి...!!**






**జనగామ జిల్లా, అక్షిత ప్రతినిధి:**

వరంగల్ పార్లమెంట్ ఎంపీ టికెట్ తనకు కేటాయించాలని ఉద్యమకారుడు, మాజీ కార్పొరేటర్, బేడ బుడగ జంగాల రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ చింత యాదగిరి మాజీమంత్రి హరీష్ రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2002నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం లో కీలకపాత్రపోషిస్తూ ఉద్యమకారుడుగా తెలంగాణ సాధించడంలో పోరాటం చేయడం జరిగిందన్నారు. పార్టీని నమ్ముకుని పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేయడం జరిగిందని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా భరించుకుంటూ తెలంగాణ సాధించడానికి తన వంతు కృషి చేశానని అన్నారు. వరంగల్ జి డబ్ల్యూ ఎం సి కార్పొరేటర్ గా ప్రజలకు సేవలు అందించడం జరిగిందని తెలిపారు. బేడ బుడగ జంగాల రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ గా,బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులుగా ప్రజలకు నిత్యం అందుబాటులోఉండడం జరుగుతుంది. తెలంగాణలో సుమారు 20 లక్షల బేడ బుడగ జంగాల ఓటు బ్యాంకింగ్ కలిగిన ఎస్సి కులానికి చెందిన తనకు మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గుర్తించి వరంగల్ పార్లమెంట్ సీట్ కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా మెదక్ బేడ బుడజంగాల అధ్యక్షులు చింతల దశరథ పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణలో 40 నుంచి 50లక్షల జనాభా కలిగి ఉన్న గోర్ బంజారాల ఆరాధ్య దైవం క్రాంతి కారి సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15వ తేదీన సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని గోర్ బంజారాలు కోరారు. ఈ మేరకు గురువారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ రోజును సాధారణ సెలవు దినంగా ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఆందోళనలు, రాస్తారోకోలు, ముట్టడి లాంటి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని గత ప్రభుత్వాలను డిమాండ్ చేసినా ఫలితం లేదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అయినా తమ విన్నపాన్ని ఆలకించి తగు చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.

# తెలంగాణలో ఎంపి ఎలక్షన్స్‌పై కాంగ్రెస్ ఫోకస్

**మంత్రులతో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే భేటీ**

**14 ఎంపి సీట్లలో గెలుపే లక్ష్యంగా దిశా నిర్దేశం**

**సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశం**

**న్యూఢిల్లీ,**

తెలంగాణలో విజయంతో ఊపుమీదున్న కాంగ్రెస్.. లోక్‌సభ ఎన్నికలపై కూడా దృష్టి సారించింది. రానున్న ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో విజయమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ లోక్‌సభ సమన్వయ కర్తలతో ఢిల్లీలో అధిష్ఠానంకీలక భేటీ నిర్వహించింది. రానున్న ఎన్నికల్లో అమలు చేయాల్సిన వ్యూహాలు, ప్రణాళికలపై సమావేశంలో చర్చించారు నేతలు. కాంగ్రెస్ పార్టీ ఇటీవలే తెలంగాణలోని 17 స్థానాలకు..14 మంది కోఆర్డినేటర్లను నియమించింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటికి శ్రీనివాసరెడ్డికి రెండేసి లోక్‌సభ నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించారు. ఇందులో భాగంగా నేటి సమావేశంలో.. మిత్రపక్షాలతో సమన్వయం చేసుకోవడంపై నేతలకు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది. మొత్తం మీద టార్గెట్ 14 గా పెట్టినట్లు తెలుస్తోంది.. ఇదే వ్యూహంతో ముందుకు సాగాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం.. మరోవైపు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ నుండి 13 నుంచి 14 సీట్లు గెలవబోతున్నామని సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.. . విజయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నట్టు చెప్పారు. ఇక రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని నేతలంతా పనిచేస్తామని మరో మంత్రి సీతక్క అన్నారు... త్వరలో అభ్యర్థుల పేర్లు అధిష్ఠానానికి నివేదిస్తామని.. ఫిబ్రవరి లోపు ఎంపీ అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని చెప్పారు. నేటి సమావేశంలో ఆయా అంశాలపై రాష్ట్ర నేతలకు హైకమాండ్ దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది.తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో కలసికట్టుగా ఎంపి సీట్లను సాధించాలన్నారు. మంత్రులు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు గురువారం నాడు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలు చర్చించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి సంబంధించిన పలు



విషయాలను మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు వివరించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రచారం ఎలా ఉండాలి, పోల్ మేనేజ్మెంట్, ప్రజలతో మమేకం అవ్వడంపై ఖర్గే మార్గానిర్దేశర చేశారన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని భావిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 17 కి 17 ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి మరిన్ని నిధులు వస్తాయని తెలిపారు. రెండు, మూడు స్థానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య పోటీ ఉందని అన్నారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని చెప్పారు. 17 కి 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు గ్యారెంటీలతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు అవకాశం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణలో 70 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని మొదట చెప్పింది తానేనని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా పార్లమెంటు సీటును 3 లక్షల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుందని తెలిపారు. 14 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ గెలుచు కుంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై చర్చించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ సీఎం రేవంత్ రెడ్డితో పాటు సమన్వయకర్తలను సమీక్షల కోసం ఢిల్లీకి ఆహ్వానించింది. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఇతర మంత్రులు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. అయితే పలు కారణాల వలన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రద్దు అయింది.దీంతో మొట్టమొదటి పార్లమెంట్ సమీక్షా సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి దూరం అయ్యారు. పార్లమెంటు ఎన్నికలపై తన అభిప్రాయాన్ని అధిష్టానానికి ఇప్పటికే తెలిపినందున రేవంత్ ఢిల్లీ పర్యటన రద్దు అయినట్లుగా తెలుస్తోంది. సీఎం షెడ్యూల్ లో సైతం ఢిల్లీ టూర్ లేదంటున్న సీఎంఓ వర్గాలు ప్రకటించాయి. ఎమ్మెల్సీ అభ్యర్థుల అంశంపై కూడా ఇప్పటికే అధిష్టానంతో చర్చించి అనుమతి తీసుకున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలపై పార్టీ ఫోకస్ పెట్టింది. తెలంగాణలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలువాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో.. పార్టీ ముఖ్య నేతలు తీవ్రంగా పాటుపడుతున్నారు. ఇదిలా ఉంటే.. తెలంగాణ మంత్రులు కొందరు ఢిల్లీకి వెళ్లారు.లోక్ సభ ఎన్నికల సన్నద్ధత సమావేశంలో ఖర్గేతో చర్చించారు. తెలంగాణ లోక్ సభ ఇంచార్జిలతో అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే అయ్యారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల అంశంపై చర్చించారు. లోక్ సభ స్థానాల్లో విజయం కోసం ఎలా చేయాలన్న దానిపై తెలంగాణ మంత్రులకు ఖర్గే సూచించారు. అలాగే టిక్కెట్ ఆశిస్తున్నవాళ్ల జాబితాను అధిష్టానం ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఉంచారు . అభ్యర్థుల్ని పరిశీలించి అధిష్టానం తన నిర్ణయం ప్రకటిస్తుంది. ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. తిరిగి వచ్చాక లోక్‌సభ నియోజకవర్గాలకు సమన్వకర్తలతో సమీక్షలు నిర్వహిస్తారని సమాచారం. ఇదిలావుంటే రెండు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల పేర్లను రేవంత్ రెడ్డి హైకమాండ్ కు పంపించారు. తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ తో పాటు అద్దంకి దయాకర్ పేరును ఎమ్మెల్సీ లుగా ఖరారు చేయాలని సిఫారసు చేసినట్లుగా తెలుస్తోంది. రెండో ఎమ్మెల్సీ అభ్యర్థిగా మైనార్టీ నాయకులకు అవకాశం కల్పించాలని హైకమాండ్ అనుకుంటే.. ఫిరోజ్‌ఖాన్, షబ్బీర్ అలీ పేర్లను పరిశీలించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పేర్లను రేవంత్ హైకమాండ్ కు పంపినందున.. వారి నిర్ణయం మేరకే.. నామినేషన్లు వేయనున్నారు. ఇక దక్షిణాదిలో కర్నాటక , తెలంగాణ విజయంతో ఇప్పుడు ఏపీపై కూడా దృష్టి పెట్టింది..కాంగ్రెస్ పార్టీ. ఇప్పటికే వైఎస్ షర్మిలను పార్టీలో చేర్చుకున్న కాంగ్రెస్ పార్టీ..ఏపీలో ఆమెకు కీలక బాధ్యతలను అప్పగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్కం ఠాగూర్ రాష్ట్రంలో తొలిసారి పర్యటించారు. విజయవాడలో ఆయన పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. పార్టీలో కొత్త చేరికలపై దృష్టిసారించాలని నిర్ణయించారు. వైసీపీ, బీజేపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు మాణిక్కం ఠాగూర్ సూచించారు.

# రాజా ది గ్రేట్

**అశోక్‌ది సింపుల్ లివింగ్**

**ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

మంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసినా సాదాసీదాగా ఉండడం మాజీమంత్రి అశోకగజపతిరాజుకు అలవాటు. ఆయన ఏనాడూ తాను రాజకుటుంబానికి చెందిన వ్యక్తిననే అహంభావానికి పోలేదు. రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి, అయినా.. గతంలో ఏడు సార్లు ఎమ్మెల్యేగా, తర్వాత ఎంపీగా కూడా పనిచేశారు. కానీ ప్రస్తుతం మాత్రం అతను చాలా సాధారణంగా ప్రజలతో కలిసి జీవిస్తున్నారు. అతను గతంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా కూడా పనిచేయడం విశేషం. విజయనగరం రాజ కుటుంబం నుంచి వచ్చిన అశోక్ గజపతి రాజు సాధారణ వ్యక్తిగా జీవించడానికే ఇష్టపడతారు. తాజాగా ఆయన తన కుటుంబంతో కలిసి హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలు కోసం ఎదురు చూస్తున్నారు. ఆ క్రమంలో అతనికి సంబంధించిన చిత్రాలను ఓ వ్యక్తి క్లిక్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడైన కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజు నిరాడంబర జీవితం గడపడం పట్ల నెటిజన్లు పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. రాజు సింప్లిసిటీకి ఇది నిదర్శమని ఓ వ్యక్తి ప్రశంసించారు. అతను ఎటువంటి భద్రత లేకుండా విజయనగరం వీధుల్లో తిరగడం నేను చుశానని మరోక వ్యక్తి కామెంట్ చేశారు. రాజ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ అతను ప్రజా జీవితంలో నిజాయితీగా ఉంటారని ఇంకొక వ్యక్తి వ్యాఖ్యానించారు. ఈ చిత్రాన్ని టీడీపీ తన సోషల్ మీడియా విభాగమైన ట్విట్టర్‌లో పోస్ట్ చేయగా..ఈ పోస్ట్‌ను షేర్ చేసినప్పటి నుంచి లక్షా 35 వేల మందికి పైగా ప్రజలు దీన్ని వీక్షించారు. అంతేకాదు 4727 మందికిపైగా లైక్ చేసి అనేక మంది రీట్వీట్లు కూడా చేస్తున్నారు. అయితే గజపతి రాజు గతంలో 1978లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై ఏడు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. రాజు 1983లో తొలిసారిగా కేబినెట్ మంత్రి అయ్యారు. దీని తర్వాత 2004 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వ శాఖల పోర్ట్‌ఫోలియోను ఆయన నిర్వహించారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కానీ 2018 మార్చిలో రాజీనామా చేశారు. ప్రస్తుతం గజపతిరాజు విజయనగరంలోని గజపతుల బంగ్లాలో నివసిస్తున్నారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో తన నియోజవకర్గానికి చెందిన వారిని ఎవరినీ హైదరాబాద్‌కు రానిచ్చేవారు కాదు. సమస్యలను నేరుగా తాసిల్దార్, కలెక్టర్లకు అర్జీలు సమర్పించేలా చేసేవారు. సమస్యలను వారికి చెప్పినా పట్టించుకోకపోతేనే ఆయన రంగంలోకి దిగేవారు. తనవద్దకు రావడం వల్ల అనవసరంగా ప్రయాణ, లాడ్జీ ఖర్చులు అవుతాయని వాదించేవారు. అందుకే ఆయన పేషీలో ఎప్పుడూ పైరవీకారులు కూడా ఉండేవారు కాదు.

# సీతారామతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

**పది లక్షల ఎకరాలకు గోదావరి జలాలు**

**యతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించిన తుమ్మల**

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి:**

సీతారామ ప్రాజెక్టుతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. సత్తుపల్లి మండలం యతాలకుంట వద్ద టన్నెల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తుమ్మల మీడియాతో మాట్లాడారు. పది లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందిస్తామని, సీతారామ ప్రాజెక్టులో ప్రధానమైందని యతాలకుంట టన్నెల్ అని తుమ్మల ప్రశంసించారు. టన్నెల్ పనులు రెండు వైపుల నుంచి చేసుకుంటూ రావాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయటమే తన రాజకీయ లక్ష్యమన్నారు. సీతారామ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామల మవుతుందన్నారు. వీలైనంత తొందరగా ప్రాజెక్టును పూర్తిచేసి ఉమ్మడి జిల్లాలో పది లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందిస్తామని చెప్పారు. ప్రాజెక్టులో యాతాలకుంట టన్నెల్ ప్రధానమైనదని, పనులు రెండు వైపుల నుంచి చేసుకుంటూ రావాలన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై ఈ నెల 8న హైదరాబాద్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి నీటి పారుదలశాఖ అధికారులతో మంత్రి తుమ్మల ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మే నెలాఖరు కల్లా సీతారామ ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని కాలువల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.పనుల్లో వేగం పెంచితే ఈ ఏడాదిలోనే వైరా రిజర్వాయర్, లంకాసాగర్ చెరువు, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు 1.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చన్నారు. ఏనూరు వద్ద లింకు కెనాల్ పనులకు టెండర్లు పూర్తి చేసి, పనులు మొదలుపెట్టాలన్నారు. యాతాలకుంటలో భూసేకరణ పూర్తయితే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్, బేతుపల్లి కెనాల్‌కు ఈ సీజన్‌లో సాగునీరు ఇవ్వొచ్చన్నారు. సత్తుపల్లి కెనాల్‌కు సంబంధించి భూసేకరణకు రూ.12 కోట్లు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పాలేరు టన్నెల్ పనులనూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తయితే పాలేరు రిజర్వాయర్‌కూ జలాలు తీసుకురావొచ్చన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




## సుకుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అల్లు అర్జున్

టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. 19ఏళ్ల క్రితం 'ఆర్య' సినిమాతో ఇండస్ట్రీలోకి దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చి.. తొలి సినిమాతోనే ప్రతిభ కలిగిన దర్శకుడిగా తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక 2021లో వచ్చిన పుష్ప సినిమాతో ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేశాడు. రాజమౌళి తర్వాత టాలీవుడ్ సినిమాను జాతీయ స్థాయిలో నిలబెట్టాడు. ఇదిలావుంటే.. నేడు ఈ లెక్కల మాస్టారు పుట్టినరోజు. ఈరోజు ఆయన 53వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా దర్శకుడికి అభిమానులు, సెలెబ్రిటీల నుంచి శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## నాని నటనకు ఫిదా అయ్యానంటున్న జాన్వీకపూర్

బాలీవుడ్ కథానాయిక జాన్వీకపూర్‌కు దక్షిణాది చిత్రసీమ అంటే ఎంతో అభిమానం. ముఖ్యంగా తెలుగు సినిమాలంటే ఆమెకు ప్రత్యేకమైన ఇష్టం. తన తల్లి, దివంగత అందాల తార శ్రీదేవికి తెలుగునాట అభిమానగణం ఎక్కువని, అందుకే దక్షిణాదిలో తన అరంగేట్రానికి తెలుగునే ఎంచుకున్నానని పలు సందర్భాల్లో చెప్పిందీ భామ. ప్రస్తుతం జాన్వీకపూర్ 'దేవర'లో ఎన్టీఆర్ జోడీగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో భాగం అయిన దగ్గరి నుంచి ఈ అమ్మడు తెలుగు సినిమాలను బాగా చూస్తున్నదట. తాజాగా నాని నటించిన 'హాయ్ నాన్న' చిత్రాన్ని ఓటీటీలో వీక్షించింది. నాని నటనపై ప్రశంసలు కురిపించింది. "నాని తండ్రి పాత్రలో అదరగొట్టాడు. ఇక మృణాల్ నటనకు ప్రేమలో పడిపోయా. మనసును స్పృశించే ఉద్వేగాలతో దర్శకుడు శౌర్యువ్ అద్భుతంగా తెరకెక్కించాడు' అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేసింది జాన్వీకపూర్. ఆమె స్పందనకు చిత్ర నిర్మాణ సంస్థ కృతజ్ఞతలు తెలిపింది. 'మీ ప్రశంసలు చాలా విలువైనవి' అంటూ ట్వీట్ చేసింది.






## షాహిద్‌కపూర్ అసాధ్యమైన ప్రేమకథ

ఈ ఏడాది వాలెంటైన్స్ డే సందర్భంగా రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు షాహిద్ కపూర్. ఆయన నటిస్తున్న తాజా చిత్రానికి 'తేరీ బాతో మే ఐసా ఉల్జా జియా' అనే టైటిల్‌ను నిర్ణయించారు. కృతిసనన్ కథానాయిక. 'అన్ ఇంపాజిబుల్ లవ్ స్టోరీ (అసాధ్యమైన ప్రేమకథ)' ఉపశీర్షిక. 'జర హట్ కే జర బచ్ కే' వంటి లవ్‌స్టోరీని నిర్మించిన దినేష్ విజన్ అందిస్తున్న మరో రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. మాడాక్ ఫిల్మ్స్ నిర్మాణ సంస్థ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి అమిత్‌జోషి-ఆరాధనా సాహ్ ద్వయం దర్శకత్వం వహించారు. యువతకు, కుటుంబ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభవంగా ఉంటుందని, న్యూఏజ్ రొమాంటిక్ మూవీగా ఆకట్టుకుంటుందని షాహిద్ కపూర్ తెలిపారు. ప్రేమలోని కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ ఈ చిత్రాన్ని రూపొందించామని దర్శకులు తెలిపారు.

## దేవకీ నందన వాసుదేవ

అగ్ర హీరో మహేష్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా నటిస్తున్న తాజా చిత్రానికి 'దేవకీ నందన వాసుదేవ' అనే టైటిల్ ఖరారు చేశారు. ఫస్ట్‌గ్లింప్స్ వీడియోను కూడా విడుదల చేశారు. అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంత్‌వర్మ కథనందించారు. మానస వారణాసి కథానాయిక. సోమినేని బాలకృష్ణ నిర్మాత. 'నీ బిడ్డకి మరణ గండం..లేదా అతని చేతిలో మరొకరికి మరణం..' అనే వాయిస్ ఓవర్‌తో టీజర్ ఆసక్తికరంగా మొదలైంది. యాక్షన్ ఘట్టాలు రొమాంచితంగా సాగాయి. 'ఏ యుగమైనా ఈ భూమిమీద దేవుడి కంటే రాక్షసుడే ముందు పుడతాడు. వాన్ని చంపడానికి దేవుడు పుడతాడు' అనే డైలాగ్ కథా సారాంశాన్ని తెలియజెప్పింది. అశోక్ గల్లా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. "మురారి' తరహా సినిమా ఇదని, కమర్షియల్ అంశాలతో ఆకట్టుకుంటుందని, సాయిమాధవ్ బుర్రా సంభాషణలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని దర్శకుడు తెలిపారు. విజువల్ వండర్‌గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దామని నిర్మాత సోమినేని బాలకృష్ణ చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: ప్రసాద్ మూరెళ్ల, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, కథ: ప్రశాంత్‌వర్మ, దర్శకత్వం: అర్జున్ జంధ్యాల.





## కాటుక కన్నులతో కవ్విస్తున్న అనన్య రాజ్..

# నాంపల్లి గాంధీజీలో సంక్రాంతి సంబరాలు

-గాంధీజీ లో అలరించిన సంక్రాంతి సంబరాలు

- అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న గాంధీజీ విద్యార్థులు





నాంపల్లి, అక్షిత న్యూస్:

మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాల్లు విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగు రంగులతో ఆటపాటలతో విద్యార్థుల హరిదాసు వేషాధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటి ముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి భోగిమంటలు వెలిగించి ఆ మంటల్లో పిడికలు వేసి ఆ పిడికల భస్మాని నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని చేదు జ్ఞాపకాలను పాత వస్త్రాలను భోగిమంటల్లో వేయాలని అన్నారు. అదేవిధంగా రేగు పండ్లను నీళ్లల్లో వేసి ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని పిండి వంటలు నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని, అందరికి శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు ఆటపాటల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ బంధనాదం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరంతర కృషితో ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎంపీడీవో రామ్ రెడ్డి



కొండపాక జనవరి 11 అక్షిత న్యూస్.

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విటల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు అశ్రద్ధ, అలసత్వాలను భోగిమంటల్లో తగలేసి, ప్రత్యేక శ్రద్ధతో, అంకితభావంతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఎంపీడీవో రాంరెడ్డి అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు సంక్రాంతి సెలవుల తర్వాత ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేక తరగతులకు హాజరై పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. మకర సంక్రాంతి కచ్చితత్వానికి నిదర్శనమని మరియు మంచి జరగడానికి శుభ పరిణామంగా భావిస్తారని కాబట్టి ప్రతి విద్యార్థి కచ్చితత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విటల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఏలాంటి ఆటంకాలు వచ్చిన వెనకడుగు వేయకుండా, కుంగిపోకుండా ముందుకు సాగాలని, నిరంతరం కష్టపడితేనే విజయం సొంతమవుతుందని అదే సూర్య భగవానుడు ఈ మకర సంక్రాంతి సందర్భంగా మనకు ఇస్తున్న సందేశం అని అన్నారు. ప్రతి పండుగలో ఏదో ఒక సందేశం ఉంటుందని ఆ సందేశాన్ని అర్థం చేసుకొని జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పండుగ సందేశాన్ని అర్థం చేసుకొని మన జీవితంలో పైకి ఎదగడానికి ఉపయోగించుకుంటే ప్రతి రోజు పండుగ అవుతుందని అన్నారు. మండలంలోని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మండల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ రాములు ఉపాధ్యాయ బృందం రఘు వర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, బాలమల్లయ్య, సత్యలక్ష్మి, భాస్కర్ రెడ్డి, తిరుపతి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటీ కి శుభాకాంక్షలు తెలిపిన బోయిన వేణు



ఖమ్మం/అక్షిత బ్యూరో :

కూసుమంచిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవం తర్వాత మొదటిసారిగా క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు దంపతులు ఈ సంధర్భంగా శీనన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

## రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందుగానే చిన్నారుల కేరింతల నడుమ హరిదాసుల ఆటపాటలతో భోగిమంటలతో అంభరాన్నంటేలా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో భాగంగా పల్లె వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులు గొబ్బెమ్మలు గాలిపటాలు బొమ్మల కొలువు పిండి వంటకాలతో పాటు విద్యార్థుల హరిదాసుల వేషధారణలు గంగిరెద్దుల ఆటలు మన సంస్కృతి సాంప్రదాయలతో అందరిని ఆకట్టుకున్నాయి. బంతిపూలు చెఱుకు గడలు మామిడి తోరణాలతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంక్రాంతి వేడుకలకు అద్భుతమైన వేదికగా మారింది.సంక్రాంతి సంబరాలలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ సూర్య భగవానుడు మకరరాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా మరియు గ్రామాలలో రైతుల వ్యవసాయం సమృద్ధిగా జరిగి కొత్త పంటలు ఇంటికి వచ్చినందున భోగి మకరసంక్రాంతి మరియు కనుమని జరుపుకుంటామంటూ తల్లిదండ్రులు పతంగులు ఎగురవేయడానికి ఆధారమైన ధారంలాంటి వారని ధారం తెగితే పతంగులు కింద పడిపోతాయంటూ విద్యార్థులు కూడా పతంగుల మాదిరిగా ఆకాశమంత ఎత్తులకు వెళ్ళి ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ మన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులను, బందువులను గురువులను మరచిపోకుండా విద్యను అందించిన స్కూల్‌కు తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకరావలంటూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలు సంస్కృతి సాంప్రదాయలు అందిస్తూ పండుగల గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా ప్రణాళికలు చేస్తున్నామంటూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణిగారు పాల్గొని చిన్నారులకు భోగి పండ్లు పోసి, హారతి ఇచ్చి హరిదాసులకు ధాన్యం దానం చేసి చిన్నారులు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంతో కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.



## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల గాంధీ ఎస్టేట్స్ అపార్ట్ మెంట్సు నందు మరియు మియాపూర్ డివిజన్ప పరిధిలో గల న్యూకాలనీలోని మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము. ప్రతి కాలనీకి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 కన్సొలేషన్ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని కొమిరిశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసిన తరువాత సాయిబాబా మరియు రామస్వామి యాదవులు మాట్లాడుతూ "ఆరోగ్యాన్ని, పారిశుధ్యాన్ని, విజ్ఞానాన్ని మేళవించే సనాతన సాంప్రదాయమే ఇంటి ముందు ముగ్గులు వేయడం అని అన్నారు."ఈ ముగ్గులు అనేక రకాలు. ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశుభ్ర పరిచి, గోమయంతో కళ్ళాపి చల్లి, బియ్యపు పిండితో రకరకాల రంగవల్లులను కళాత్మకంగా మహిళలు తీర్చిదిద్దుతారు. ముఖ్యంగా ధనుర్మాసంలో. ఈ బియ్యపు పిండి తినేందుకు చీమలుచేరి క్రిమి కీటకాలను లోపలికి రాకుండా కాపాడతాయి. అలాగే గోమయం వాసన వలన కూడా విషపూరితమైన కీటకాలు ఇంటి పరిసరాలలోకి రావు. దీని వలన పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మానవులు ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం కలుగుతుంది. దీనితోపాటు చూడటానికి ఇంటి ముందు అందంగా కన్పిస్తాయి ముగ్గులు. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలకు జరిగే వ్యాయామం వలన అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నివేదికలు తెలుపుతున్నాయి " అన్నారు."పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్ మెంట్ కల్చర్ బాగా పెరిగిన తరువాత మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరానికి అందించడానికి మరియు మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నాం "అని తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా శ్రీమతి తాటిచర్ల వరలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శ్రీమతి విజయలక్ష్మి, వరలక్ష్మి మరియు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీధరు, శ్రీనివాస్, శ్రీమతి శిరీష్, ప్రసాద్ మరియు మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ గౌడ్ చేతుల మీదుగా బి.ఆర్.ఎస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

నూతన సంవత్సరం 2024 ను పురస్కరించుకొని 109 డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ చే వారి నివాసంలో నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రామ్ కటకం , మైనారిటీ నాయకులు జహిరుద్దీన్, యువ నాయకులు సంజు గౌడ్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ దాన్‌తో ఓ వృద్ధుడికి ప్రాణదానం

-మూత్రపిండ మార్పిడి చేయించుకున్న తర్వాత ఎన్నో ఏళ్లపాటు ఆరోగ్యంగా జీవించొచ్చంటున్న వైద్యులు

సూర్యాపేట/అక్షిత ప్రతినిధి :



మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న చాలామంది రోగులకు మూత్రపిండాల మార్పిడి తర్వాత ఎక్కువ కాలం జీవన ప్రమాణం ఉండదని చాలా అపోహేలుంటాయి. మూత్రపిండాల మార్పిడి జరిగిన తర్వాత రోగి కొన్ని నెలలు లేదా మహా అయితే ఓ రెండు సంవత్సరాల పాటు మాత్రం బతికుంటాడని చాలామంది భావిస్తారు. కానీ మూత్రపిండాల మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్న తర్వాత ఎన్నో ఏళ్లపాట ఆరోగ్యంగా జీవించొచ్చని డాక్టర్లు చెబుతున్నారు. జులై 2015లో మూత్రపిండం మార్పిడి చేయించుకుని ఒక రోగి ఇప్పుడు చాలా ఆరోగ్యంగా ఉన్నారు. కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. శశికిరణ్ ఆధ్వర్యంలోని యశోదా ఆసుపత్రి వైద్య బృందం జీవన్ దాన్ పథకం ద్వారా ఓ వృద్ధుడికి అత్యాధునిక ప్రమాణాలతో కూడిన కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేసి ప్రాణదానం చేసింది.2014 లో భద్రారెడ్డి అనే రోగిని యశోదా ఆసుపత్రికి తీసుకొచ్చినప్పుడు ఆయన మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారు. వెంటనే ఆయనకు హెమో డయాలసిస్ చెయ్యడం జరిగింది.ఆయన ఎక్యూట్ పల్మనరీ ఎడిమాకు సంబందించిన సమస్యలతో అనేకసార్లు బాధపడుతుండడంతో ఇన్ పేషెంట్ కేర్ అవసరమయ్యింది. మూత్రపిండం మార్పిడి చేయించుకోవచ్చని యశోదా వైద్యబృందం ఆయనకు సూచించింది. కానీ దురదృష్టవశాత్తూ రోగి కుటుంబ సభ్యుల్లో ఎవరికీ ఆయనకు సరిపడే మూత్ర పిండం లేదు. అప్పుడాయన జీవన్ దాన్ కార్యక్రమం ద్వారా మూత్రపిండాలను దానం చేసి దాతలకోసం రిజిస్టర్ చేసుకున్నారు. జులై 2015 లో ఆయనకు ఓ దాత ద్వారా మూత్రపిండం లభించింది. యశోదా వైద్యబృందం అత్యాధునిక విధానాల్లో శస్త్ర చికిత్స చేసి ఆయనకు మూత్ర పిండం మార్పిడి చేసింది. అప్పటినుండీ ఇప్పటివరకూ ఆయన తన దైనందిన కార్యక్రమాలు చూసుకుంటూ వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబంతో కలసి హాయిగా జీవిస్తున్నారు. ఇప్పుడు ఆయన ఆరోగ్యం మాత్రమే కాక తన ఆర్థిక స్థితి కూడా ఎంతో మెరుగయ్యింది.ఆధునిక కాలంలో జీవనశైలిలో మార్పులు హైపర్ టెన్షన్, డయాబెటీస్ లాంటి కారణాలవల్ల వృద్ధి చెందుతున్న వ్యాధుల్లో క్రానిక్ కిడ్నీ డిసీజ్ కూడా ఒకటి. కిడ్నీ ఫెయిల్ కావడంతో పాటుగా హృద్రోగం కూడా ఎంతోమంది రోగుల ప్రాణాలు పోవడానికి కారణమవుతోంది. ఈ వ్యాధితో బాధపడుతున్న ఎంతోమంది రోగులు ఈ రెండు కారణాలవల్ల హెమో డయాలసిస్ ద్వారా అనేక విధాలైన ఇబ్బందులు, బాధలకు లోనై అతి తక్కువ ఆయుఃప్రమాణాన్ని కలిగి ఉండడం తరచూ కనిపించే విషయం. ఇటువంటి స్థితిలో ఉన్న రోగులకు కిడ్నీ మార్పిడి చెయ్యడం చాలా మంచి చికిత్స. కిడ్నీ మార్పిడి ద్వారా అటువంటి రోగులు మళ్లీ పునర్జన్మను పొంది పూర్వంలా సాధారణమైన ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందగలరు. ఇటువంటి ఇబ్బందులతో బాధపడుతూ చిట్ట చివరి దశలో ఉండి డయాలసిస్ చేయించుకుంటున్న రోగులు కిడ్నీ మార్పిడి ద్వారా మళ్లీ సాధారణ స్థితిని జీవన ప్రమాణాన్ని పొందవచ్చు. యశోదా ఆసుపత్రిలో ఇటువంటి రోగులకు ఇప్పుడు అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన చికిత్స తక్కువ ఖర్చులో అందుబాటులో ఉంది.నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు యశోదా ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు కూడా మరో చక్కటి ఉదాహరణ. హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని వారు తెలిపారు.

## గ్రేట్ వే స్కూల్ లో ముదస్తు సంక్రాతి వేడుకలు

అక్షిత, తిరుమలగిరి (సాగర్) :

శుక్రవారం నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో ముందస్తు బోగి సంక్రాంతి కనుమ పండుగ వేడుకను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాచారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో హరిదాసు వేషదారణతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.చిన్నారులను బోగి పండ్లు పూలతో వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాచారి మాట్లాడుతూ.. పాఠశాల చిన్నారులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.రైతులు భోగి భాగ్యాలతో సకల సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.రైతులకు పంట చేతికి వచ్చే సమయం కావడంతో భోగి సంక్రాంతి కనుమ పండుగలను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.విద్యార్థులు పండుగ పూట మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎఫ్ఎ త్రీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, నాగయ్య, శ్యామ్ సుందర్ రెడ్డి,వెంకన్న బషీర్,రంజాన్సింగ్, ఆంజనేయులు, నరేష్, మంజుల,మోక్ష,సరిత, శోభరాణి, లక్ష్మి, సోని, మాధవి, జమీలా, శ్రీలత, కల్పన,తనవీర్, సఫియా తదితరులు ఉన్నారు...




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 12 జనవరి 2024 పేజీలు : 8

## స్మార్ట్ కిడ్జ్ లో ఘనంగా సంక్రాంతి సంబురాలు



వార్త 8లో

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలు ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు హరిదాసు, రైతు, వంటి సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే విధంగా విద్యార్థులు వివిధ రకాల వేషాధారణలు వేసి గాలిపటాలు ఎగురవేసి అలరించారు ఈ కార్యక్రమంలో సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ ఆట పాటలతో అలరించారు, అనంతరం పాఠశాల డైరెక్టర్ జూలకంటి ...మిగతా 2లో

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**



మండల కేంద్రానికి చెందిన మాలి ప్రతాప్ రెడ్డి , బోస్క వెంకటయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. గురువారంనిర్వహించిన మృతుల దశ దిశకర్మ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.మృతుల చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతులకుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్య్ర కమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు రేగట్టే రవీందర్ రెడ్డి, నగవెళ్ళి మధు, మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్,ఎలే నాగేశ్వరరావు, రావు ఎల్లారెడ్డి, పుట్టల వెంకన్న బొంగర్ల వినోద్ మాతంగి చంటి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.





## విధులు సక్రమంగా నిర్వర్తించినప్పుడే సరైన సంతృప్తి

వార్త 8లో



## వెలిమినేడు సింగిల్ విండో నూతన చైర్మన్ ఎన్నిక

వార్త 8లో

## మేడారం పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి



**జనవరి చివరి వారంలో పూర్తి చేయాలి**
**ఐటీడీఏ పీఓ అంకిత్.**
**జిల్లా ఉన్నత అధికారులతో**
**మేడారం జాతర పై సమీక్ష సమావేశం.**
**జాతర నిర్వహణ ను ఎనిమిది జోన్లు,**
**42 సెక్టార్లు గా విభజన.**
**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి.**

**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**

మేడారం పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఐ టి డి ఎ పి ఓ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం మేడారం లో సమ్మక్క భవనం లో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర , తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణపై ములుగు ఎస్ పి శబరిష్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ మాట్లాడుతూ జాతర నిర్వహణలో మేడారం ప్రాంతాన్ని మొత్తం ఎనిమిది జోన్లుగా , 42 సెక్టార్లుగా విభజించామని వాటికి సంబంధించిన అధికారులను సైతం నియమించామని అన్నారు....మిగతా 2లో



## సంక్రాంతి సంబరాలు జరుపుకున్న వడ్డేపల్లి విద్యార్థులు

వార్త 8లో

## ఎసిబి అధికారుల వలలో లంచగొండి ఉద్యోగులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జనగామ జిల్లా కేంద్రము లో యాభై వేలు లంచం తీసుకుంటూ ఏసిబీ అధికారులకు అడ్డంగా చిక్కిన జనగామ డీఎంహెచ్వో, ప్రశాంత్,జూనియర్ అసిస్టెంట్ అజార్.



# 50,000 లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో జిల్లా వైద్య అధికారి.. వరంగల్ ఏసీబీ డిఎస్పి సాంబయ్య

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ సహా ఆయన కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ అస్గర్ లు రూ. 50,000 లంచం తీసుకుంటూ గురువారం జనగామలో ఏసీబీకి చిక్కారు. జిల్లాకు చెందిన ఒక ఫార్మసిస్ట్ స్రవంతి నుండి లంచం డిమాండ్ చేసి డబ్బులు తీసుకుంటుండగా జూనియర్ అసిస్టెంట్ ను డీఎంహెచ్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ప్రశాంత్ ఆదేశాల మేరకే అస్గర్ డబ్బులు తేలడంతో ఇద్దరిని ఏసీబీ కస్టడీలోకి తీసుకున్నారు. రైడ్ కొనసాగుతుంది. ఈ రైట్ లో వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య సహా పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.



# శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బందికి ఆర్థిక సహాయం అందజేత...



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బందికి గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు మరియు పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంని కోరారు. శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం డిసెంబర్ నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ సభ్యుల చేతులమీదుగా సత్యం శ్రీరంగం కార్యాలయంలో అందజేశారు.

# మిరప తోటను సందర్శిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు.

**జీవ శిలీంద్రనాశులు వాడితే మంచి ఫలితాలు ఉంటాయి.**

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



గురువారం నాడు గరిడేపల్లి మండలంలోని రాఘవపురం గ్రామంలో మిరప తోటను సందర్శించినట్టు కేవికే సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిరప తోటలో నల్ల తామర పురుగులు మరియు ఎండు తెగులు లక్షణాలు గమనించినట్టు తెలిపారు. నల్ల తామర పురుగు నివారణకు ఎకరానికి 40-50 నీలిరంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి. ఎకరానికి ఒక సోలార్ దీపపు ఎరను ఏర్పాటు చేసుకోవాలి. తదుపరి ఒక లీటరు వేప నూనెతో జీవ శిలింద్రనాషినులు అయిన బవేరియా బసియానా ఒక లీటరు మరియు వట్టిసీలియన్ లకాని ఒక లీటరు, 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఎండు తెగులు నివారణకు ఒక లీటరు ట్రైకోడెర్మా విరిడే 200 లీటర్ల నీటిలో కలిపి మొక్కల మొదల్లలో పోసుకోవాలి. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీలో చదువుతున్న బిఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు గణేష్, భువన్, నోయల్, అక్షిత్, ప్రదీప్, సుజీత్, నితిన్, రుఫాస్, ఆదిత్య మరియు రైతులు నవీన్ పాల్గొన్నారు.

# పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం.**

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



ఈ రోజు గరిడేపల్లి మండల పరిధిలో పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మీశంబిరెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించి, వారు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా అభినందకరమైన విషయమును విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో అన్ని రకాల పోటీలలో ముందంజలో ఉండాలని పాఠశాల ఉపాధ్యాయులకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుగులోతుసైదా నాయక్ పిఏసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి ఉపాధ్యాయురాలు టి.రజిత అంగన్వాడి టీచర్ సుగుణ ఆయా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు





(మొదటి పేజీ తరువాయి)

వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే రైతులకు ప్రత్యేకమైన విశిష్టమైన పండుగని మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశిస్తాడని ఆ రాశిలో ప్రవేశించే రోజులు మకర సంక్రాంతి అంటారని ప్రతి ఒక్కరూ భోగి రోజు దక్షిణాయణంలో పడిన కష్టాలను సమస్యలను భోగిమంటల రూపంలో అగ్నిదేవుడికి సమర్పించి కొత్త వ్యవసాయ పనులను చేపడతారని సాయంకాలం రోజున బొమ్మల కొలువు చిన్నారులకు భోగిపండ్లతో పూజలు నిర్వహించి ఘనంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డిజ్ పాఠశాల ఏవో పోల గోవర్ధన్, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.

# మేడారం పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జాతర సమయం దగ్గర పడుతున్నా నేపథ్యంలో అధికారులు పనులను జనవరి చివరి వారం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర జరిగే సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ములుగు జిల్లా పేరు ప్రతిష్టలు నిలబెట్టేలా అధికారులు పనిచేయాలని అన్నారు. జాతర నిర్వహణ మొత్తంలో నోడల్ అధికారులు మరియు సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని వారందరూ ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి జోనల్ అధికారి తో గత అనుభవాల తో, జాతరలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. తెలంగాణ చీఫ్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జాతర కు వచ్చే భక్తులకు ఈ నెల నుంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా వైద్య అధికారి అన్నారు. జాతర సమయంలో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మేడారం జాతరకు వచ్చే రహదారులు మరమత్తులు కూడా త్వరలోనే పూర్తి చేయాలని అన్నారు. శానిటేషన్ పనులు విషయం లో మండల అధికారులు, ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో ఉండాలని అన్నారు, జాతర కోసం ఆరు వేల ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం దృష్టిలో ఉంచుకొని అదనంగా బస్సులను సిద్ధం చేశాం అని అన్నారు. గతం లో 3200 బస్ లు అందుబాటు లో ఉన్నాయని ఇప్పుడు మాత్రం 7 జిల్లాల నుంచి 6 వేల బస్ లను సిద్ధం చేశాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వేణు గోపాల్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి , డి ఎస్ పి రవీందర్, డి పి ఓ వెంకయ్య , సంక్షేమ అధికారి ప్రేమలత , ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంత రావు , విద్యుత్ శాఖ డీ ఈ నాగేశ్వర రావు, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, తాహాశీల్దార్ రవీందర్ తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి అర్ ఐ సునీల్ యాదవ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**



తాడ్వాయి మండల నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేసే వారికి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ , సహకార సంఘం మాజీ చైర్మెన్ పాక సాంబయ్య , స్థానిక సర్పంచ్ ఇర్ప సునిల్ దొర , మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు , జిల్లా సీనియర్ నాయకులు తాండాల శ్రీను , బెజ్జూరి శ్రీనివాస్ , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డీ , రంగరబోయిన జగన్ , పంబాపూర్ సర్పంచ్ జానకి రాంబాబు , బీసీ సెల్ మండల అధ్యక్షులు (సింగిల్ విండో డైరెక్టర్) యాశాడపు మల్లయ్య , ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తం నారాయణ , గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధబోయిన శ్రీనివాస్ , పాక రాజేందర్ , మొక్క శ్రీను , మండల నాయకులు తొలేం కృష్ణ , కారెంగుల రాంబాబు , మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధబోయిన రానా రమేశ్ , నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**



మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు అంతేకాకుండా దూడూ బసవన్న గంగిరెద్దుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు సంక్రాంతి పండుగ సెలవులు నేటితో ముగియడంతో పిల్లలను స్పెషల్ ఆఫీసర్ సుజాత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు అదేవిధంగా సంక్రాంతి పండుగ తలపించేలా పాత వస్తువులను మంటల్లో వేసి సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

**పాఠశాల ను తనిఖీ చేసిన డిఇఓ పాణీని**

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ములుగు డిఇఓ పాణిని గురువారం సందర్శించారు ఈ సందర్భంగా సంక్రాంతి సెలవులకు వెళ్తున్న విద్యార్థినులను పలకరించారు సెలవులకు వెళ్లిన విద్యార్థులు 18 తారీకు వరకు విద్యార్థులు తిరిగి పాఠశాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు పండగ వెళ్లిన విద్యార్థులు సంతోషంగా జరుపుకోవాలని వారిని కోరారు అనంతరం మండల నోడల్ అధికారి కేశరావు సందర్శించారు విద్యార్థులకు ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి సెలవులు ముగిసిన వెంటనే విద్యార్థులు తిరిగి పాఠశాలకు .రావాలని వారు విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుజాత పాఠశాల టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురవెల్లి ఆలయ కమిటీ చైర్మన్ ను సన్మానించిన యాదవ సంఘం నాయకులు

**చేర్యాల( కొమురవెల్లి),జనవరి 11 అక్షిత ప్రతినిధి:**



హైదరాబాద్ రామకోటి లోని షాలిమార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కొమురవెల్లి యాదవ డోనర్స్(దాతలు) గురువారం నూతనంగా ఏర్పాటైన కొమరవెల్లి ఆలయ కమిటీ చైర్మన్ పి లక్ష్మారెడ్డి ని ఘనంగా సన్మానించిన యాదవ సంఘం నాయకులు, పొటెల్ సదానంద్ యాదవ్ శైలేందర్ యాదవ్ గడ్డం మహేష్ యాదవ్ పయ్యావుల ప్రవీణ్ యాదవ్ నేతుల దుర్గా యాదవ్ పింజర్ల మల్లికార్జున్ యాదవ్ హైదరాబాద్ జంట నగరాలకు చెందిన యాదవ భక్తుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు ముఖ్యమని దేవాలయ అభివృద్ధికి దాతలు సహకారం అవసరమని జనవరి 21వ తేదీన జరిగే మొదటివారం జంట నగరాలకు చెందిన సుమారు లక్ష మంది భక్తులు హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు లైటింగ్ ఏర్పాటు పార్కింగ్ ఇబ్బంది కాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వంలో దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ మరియు జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహాయ సహకారాలు తో దేవాలయానికి అధిక నిధులు తీసుకొని అభివృద్ధి చేస్తామని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి అందరూ దాతలు సహకరించాలని కోరారు.





# డాక్టర్ను పంపియండి సారూ....!

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

మండలంలోని పాములపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పశు వైద్యశాలలో డాక్టర్ లేక రోజులు గడుస్తున్నా కూడా పట్టించుకోని పై అధికారులు గోపాల మిత్రులతో వైద్యం చేస్తున్న ఇన్చార్జి అధికారి విధులకు రావడంలేదని గ్రామస్తులు అడిగిన సందర్భాల్లో నేను వేరే ఊర్లో డ్యూటీలో ఉన్న అని చెప్పి గోపాలమిత్రతో వైద్యం చేయిస్తూ పశువులకు సరైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే వీరేశం



**అక్షిత, చిట్యాల**

నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం చిట్యాల పట్టణ కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలో రెండు గ్యారంటీలు విజయవంతంగా అమలు అవుతున్నాయని మిగిలిన హామీలను కూడా వీలైనంత త్వరలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అధికారులు పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు జరిగేల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కురేళ్ళ లింగస్వామి, జెడ్పిటిసి సుంకరి ధనమ్మ, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జడల పూలమ్మ, సర్పంచులు అంతటి వెంకటేష్ జనగాం రవీందర్, ఏర్పుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ ఘాతంతో గేదె మృతి

**నిడమనూరు, అక్షిత ప్రతినిధి :**



విద్యుత్ ఘాతంతో గేదె దుర్మరణం చెందిన సంఘటన వేంపాడు గ్రామంలో జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం ..వేంపాడు గ్రామానికి చెందిన రైతు శిరసనగండ్ల అంజయ్య కు చెందిన గేదె ను మేత కోసం గ్రామ శివారులోకి తోలుకెళ్ళాడు. రమేష్ అనే రైతు వ్యవసాయ భూమి వద్ద విద్యుత్ ట్రాన్సఫార్మర్ వద్ద మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె మృతితో రూ 80 వేలకు పైగా నష్టం సంభవించినట్లు రైతు అంజయ్య విలేకరులకు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ గోపాల్ రావు తెలిపారు.

# నేడు త్రీ ఫేస్ అగ్రికల్చర్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



నార్కెట్ పల్లి 220 కెవిఏలో మరమ్మత్తుల కారణంగా నేడు శుక్రవారము 12వ తేదీన ఉదయం 8 గంటలు నుండి సాయంత్రం 5 వరకు రామన్నపేట, వలిగొండ మండలాలకు చెందిన అగ్రికల్చర్ సప్లయ్ త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని స్థానిక విద్యుత్ శాఖ ఏడీఈ సిహెచ్ నరేశ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# నా వేతనం పేదల సేవకే వెచ్చిస్తా: ఎమ్మెల్యే లయన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శాసనసభ్యులుగా తనకు లభించే వేతనం పేదల సేవకే వెచ్చిస్తానని జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జరిగిన క్లబ్బు సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నవంబర్ నెలలో క్లబ్ సభ్యునిగా చేరిన తనకు నెల రోజుల పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం స్పాన్సర్ చేసే అవకాశం కల్పించి, తన విజయంలో భాగస్వాములైన క్లబ్ సభ్యులకు కృత్జ్ఞతలు తెలిపారు. రాజేశ్వర్ రెడ్డి శాసన సభ్యుడు గెలిచిన తర్వాత తొలిసారి క్లబ్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆయనను సభ్యులు ఘనంగా సన్మానించారు. పూర్వ రీజియన్ చైర్మన్ వి. ప్రసాద రావు ఎమ్మెల్యే ను సభకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కోట్ల రూపాయల విలువ చేసే లయన్స్ క్లబ్ ఆబాద్ భవనం సమాజ సేవకు ఉపయోగపడే విధంగా కలిసి పని చేద్దాం అని అన్నారు. ఎస్.ఎఫ్. ఐ. కార్యకర్త స్థాయి నుండి కష్టపడి పనిచేసి స్తితిమంతుడైన తాను సమాజ హితం కోసం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. జనగామ జిల్లా అభివృద్ధి ప్రత్యేకించి పట్టణ పురోభి వృద్ధికి అందరం రాజకీయాల కతీతంగా పనిచేసి ప్రగతి సాధిద్దామని అన్నారు. పూర్వ జిల్లా గవర్నర్ లు డా. డి. లవకుమార్ రెడ్డి, కన్న పరశురాములు, రీజియన్ చైర్మన్ కే. రాజశేఖర్ రెడ్డి, జోన్ చైర్మన్ పప్పు వెంకట్ రెడ్డి, కార్యదర్శి పాశం శ్రీశైలం, కోశాధికారి వడిషర్ల ప్రవీణ్, పూర్వ అధ్యక్షులు చిర్ర ఉపేందర్ రెడ్డి, అల్లాడి ప్రభాకర్ రావు, నాగబండి రవీందర్, ఇ. ప్రభాకరరెడ్డి, జి. సీతారాం, గౌస్ మోహిఉద్దిన్, పెద్ది వేంకట నారాయణ గౌడ్, ఇంకా శ్రీభాశ్యం శేషాద్రి, ఇ. మల్లారెడ్డి, డా. పి.






నాగేశ్వరరావు తదితరులు ఎమ్మెల్యేను అభినందిస్తూ ప్రసంగించారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**

గురువారం వడ్డే ఓబన్న జయంతి పురస్కరించుకొని సంక్షేమ భవన్, ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వార్యంలో శ్రీ వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించినారు.అడిషినల్ కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న వంటి వీరులను చూడలేదని అని కోనియాడరు.వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి లక్ష్మన్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న భారతదేశ దేశభక్తి చరిత్రలో సముచిత ఖ్యాతిని పొందారని కోనియాడరు. ఇంకను ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన వారు తెలంగాణ వడ్డెర సంఘ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ తురక వీరబాబు,ములుగు జిల్లా జేఏసీ సంఘ అద్యక్షులు అలకుంట్ల రమేష్ ,ములుగు జిల్లా సంఘ ఉపదక్షులు గొల్లెన సారంగపాణి,ములుగు జేఏసీ కన్వీనర్ గండికోట వెంకటస్వామి,మల్లంపల్లి మండల అధక్షులు గొల్లెన సంతోష్ మరియు సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది. బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు రేణుక,మానస ,సరిత, జి.గోపాల్ చారి ,రత్నాకర్ ,గణేష్ నాలుగవ తరగతుల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో వడ్డె ఓబన్న 217 వ జయంతి ఉత్సవాలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రేనాటి వీరుడు స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న గారి 217వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేటు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో గురువారం వడ్డె ఓబన్న జయంత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినదని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి.జ్యోతి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు కార్యదర్శి కుంచపు వెంకటేశ్వర్లు రాష్ట్ర న్యాయకులు దేరంగుల బ్రహ్మం పల్లెపు సోమరాజు మాట్లాడుతూ వడ్డెరలకి చరిత్రలో చముచిత స్థానం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి పత్యేకంగా దన్యవాధములు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు వారి సమస్యలను 1. వడ్డెర కులాన్ని యస్టి జాబితాలో చేర్చాల్సిందిగా ఖమ్మం లకారంట్యాంక్ బండ్ పై వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వడ్డెరలకు ఖమ్మం జిల్లా కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు కావలసిన స్థలము మరియు భవన నిర్మాణమును ప్రభుత్వం సమకూర్చాలని వడ్డెర స్టేట్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ను నిర్మించాల్సిందిగా వీటితోపాటు వడ్డెరలకు కావలసిన సామాగ్రిని సహకార సంఘాల ద్వారా జెసిబిలు ప్రోక్లెన్లు డోజర్లు టిప్పర్లు అందించాలని ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు జిల్లా కార్యదర్శి కుంచపు వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు దేరంగుల బ్రహ్మం వల్లెపు సోమరాజు బత్తుల నాగేశ్వరరావు పిట్ల కృష్ణమూర్తి ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు చింతల జ్యోతిబసు చల్లా నాగులు తమ్మిశెట్టి వెంకటనారాయణ బత్తుల తిరుమల రావు పల్లపు వెంకన్న పల్లపు రాము దేరంగుల రామారావు బండారి సురేష్ కుంచపు వెంకటేశ్వర్లు వేముల వెంకటనారాయణ వేముల వెంకటేష్ సంపంగి లక్ష్మణ్ వేముల వెంకన్న ఆలకుంట కొండలు కుంచపు లింగయ్య బొంత నాగరాజు వేముల పిచ్చయ్య కుంచపు కుమార్ పల్లపు గోవిందు ఇరగదిండ్ల ఆశయ్య విడగొట్టి రెడ్డి పల్లపు యాదయ్య విడగొట్టి రమేష్ సంపంగి మల్లయ్య బత్తుల శ్రీను రాయల వెంకటేశ్వర్లు గుంజ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు మండల వాసి ఎంపిక

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**





తుంగతుర్తి లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చిన రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన చినలచ్చి యామిని రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక అయ్యింది.ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిల్లా టీం కు ఆల్ ద బెస్ట్ చెప్పారు.

# ఎమ్మార్పీఎస్-టీఎస్ కర కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల,జనవరి 11 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా,గురువారం ఎమ్మార్పీఎస్- టీఎస్ కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో పట్టణాల్లో పల్లెల్లో పరిశుద్ధ కార్మికులు పనిచేస్తున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాదిగ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామాలలో పట్టణాలలో చాలీచాలని జీతాలతో రోడ్లు ఊడుస్తూ, మలమూత్రాలు ఎత్తిపోస్తూ జీవనం సాగిస్తున్న దళిత పారిశుద్ధ్య కార్మికులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని రాజేందర్ డిమాండ్ చేశారు. డప్పు చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 29న హైదరాబాదులో నిర్వహించే పోరుగర్జన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. వేల సంవత్సరాల నుంచి మాదిగలు చెప్పులు కుట్టి జీవిస్తూ అంటరానివారీగా సమాజం వెలివేసిన ప్రతి భారతీయుని పాదం కందిపోకుండా చెప్పులు కుట్టి జీవిస్తున్న సేవకులు మాదిగలు మాత్రమేనన్నారు. అలాగే మనుషుల జీవితాలలో ఏ కార్యక్రమమైనా అందులో భాగమయ్యే మొదటి కళారూపం అయిన డప్పు కొడుతూ జీవనం సాగించే వారు కూడా మాదిగలు మాత్రమేనని తెలిపారు. ఎలాంటి శుభకార్యాలైన, అశుభకార్యలైన డబ్బు లేకుండా జరగని అలాంటి డప్పు కొట్టేవారికి, చెప్పులు కుట్టే వారికి సరైన గౌరవం దక్కడం లేదని ఆవేదన చెందారు. గత ప్రభుత్వాలు బీసీ కులాలకు అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ఆర్థిక సహాయం చేసింది కానీ మాదిగలకు సరైన గుర్తింపు లభించలేదన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడైనా మాదిగల వృత్తిదారులను గుర్తించి డప్పు చెప్పకు పెన్షన్ కల్పించి పారిశుద్ధ్య కార్మికులను పరిమినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 29న హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో నిర్వహించే తలపెట్టిన పోరుగర్జన కార్యక్రమంలో మాదిగ మాదిగ ఉపకులాల నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య. మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి,కొమురవెల్లి ఎంపిపి తలారి కిర్తన,మార్కెట్ చైర్మన్ సుంకరి మల్లేశం,వైస్ చైర్మన్ పూర్మ వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షురాలు తాడెం రంజిత,ఎమ్మార్పీఎస్ నాయకులు కొమురవెల్లి మండల ఇంచార్జి మాదాస్ మల్లయ్య, మరియు విష్ణు, సాయి, విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.



# యువతకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

## - నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యం లో వర్క్ షాప్

## - 17 వరకూ కొనసాగనున్న కార్యక్రమాలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**





రోడ్డు భద్రత అవగాహనపై నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ కళాశాలలలో నేడు వర్క్‌షాప్ నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలపై యువతకు ప్రత్యక్ష అవగాహన కల్పించడంలో భాగంగా ట్రాఫిక్ సిబ్బందితో శిక్షణ నిర్వహించడంతో పాటుగా సందేహాల నివృత్తి చేపట్టారు. ఈనెల 11 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న నేషనల్ యూత్ వీక్ లో భాగంగా రహదారి భద్రత అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా లక్నేపల్లిలోని బాలజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆండ్ సైన్స్ (బిట్స్), ఉర్సుగుట్టలోని తాళ్ల పద్మావతి ఫార్మసి కాలేజీలలో నేడు వర్క్ షాప్ నిర్వహించారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ విధానంగా కాకుండా సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను భాగస్వామ్యం చేసేందుకు మరియు రోడ్డు భద్రతలో గురించి యువతకు భాగస్వామ్యం కల్పించడంలో భాగంగా దేశవ్యాప్తంగా యూత్ వీక్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పై రెండూ కళాశాలలో ట్రాఫిక్ అధికారులు, సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత నియమాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలపై అవగాహనతో పాటుగా లైసెన్స్ పొందడం వంటివి రవాణ మరియు ట్రాఫిక్ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది వివరించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం వల్ల ప్రతి ఏటా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. గ్రామాలలోని ప్రజలకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించిని ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ సందర్భంగా హాజరైన వారికి టీ షర్టులు మరియు క్యాప్‌లు పంపిణీ చేశారు. శిక్షణ పొందిన మైభారత్ వాలంటీర్లు ట్రాఫిక్ సిబ్బందికి సహకరిస్తూ వాలంటీర్లుగా సేవలు అందించనున్నారు. తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిషన్స్ చైర్మన్ టి.మల్లేషం, డైరెక్టర్ డాక్టర్ టి.వరుణ్, ప్రిన్సిపల్ డాక్టర్ జూపల్లి వెంకటేశ్వరరావు, ఎంవీఐ వరంగల్ కే రవీందర్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకన్న, నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి అన్వేష్ చింతల, ఎన్‌సీసీ అధ్యాపకులు, ఎన్‌వైకే వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు పాల్గొన్నారు. బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ వి.రాజేంద్రప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వీఎస్.హరిహరన్, డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి.నారాయణ్, నర్సంపేట సర్కిల్ ఇన్‌పెక్టర్ ఎస్.రవికుమార్, ఎస్ఐ రాజు, ఎంవీఐ శాలిని, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో పద్మాశాలి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ వీక్ నిర్వహించారు. వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ మడ్డి రాజ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం తాండ్ర రాజేందర్, టీంలీడర్ సంపత్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# దప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి

## పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి..... మారపాక నరేందర్ మాదిగ

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి నల్గొండ :**

జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర కరపత్రం ఆవిష్కరణ చెప్పులు కుట్టువాని సేవకు భారతావని అప్పు పడ్డది సుమీ గుర్రం జాషువా మహాకవి గుర్రం జాషువా ఎప్పుడో రాసి ఉన్నాడు ఈ దేశంలో వేల సంవత్సరాల నుండి మాదిగలు డప్పులు కొట్టుకుంటూ చెప్పులు కుట్టుకుంటూ దుర్భర జీవితం గడుపుతున్నారు చచ్చిన పశువుల చర్మాన్ని వలచి లందలో నానబెట్టి తంగేడు చెక్కతో శుభ్రం చేసి మనుషులందరి కాళ్లకు చెప్పులు కుట్టి జీవిస్తున్న గొప్ప చరిత్ర మాదిగలకు ఉంది... శుభకార్యాలైన, అశుభ కార్యాలయం డప్పు లేకుండా జరగవు. ఊరు నిద్రపోతున్న వేళ వారిని మేలుకొల్పే బాధ్యతను డప్పు తీసుకుంటుంది. డప్పు పెళ్లి చేస్తుంది. చిందులేపిస్తుంది. చావులకు డప్పులే ముందుంటాయి. డప్పు ప్రాచీన కళారూప వాయిద్యం... చెప్పు డబ్బు ను తమ జీవితంలో భాగం చేసుకున్న మాదిగలు తమ జీవితాన్ని సమాజానికి అర్పించారు. కానీ సమాజం గాని ప్రభుత్వం గాని మాదిగల జీవితాలను పట్టించుకున్న దాఖలాలు లేవుదేశంలో గ్రామాలన్నింటిని పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను దళితులు తీసుకున్నారు అంటే మిగతా కులాలన్నీ దళితులకు పారిశుద్ధ పనిని బలవంతంగా అంట కట్టారు వేల సంవత్సరాలుగా దళితులు వూరి మలమూత్రాలను ఎత్తివేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈనాటికి కూడా చాలా గ్రామాలలో మలాన్ని తమ చేతులతో ఎత్తివేస్తూ జీవనం సాగిస్తున్నారు. కంప్యూటర్లు వచ్చాయి యంత్రాలు పెరిగాయి ఆధునికత మనిషి జీవితంలోనికి ప్రవేశించింది. అయినా ఇంకా తెలంగాణ గ్రామాల్లో రోడ్లు ఊడ్చేది మలమూత్రాలని ఎత్తుపోసే పనులను పారిశుద్ధ కార్మికులు చేస్తున్నారు. వారంతా దళితులు చాలీచాలని జీతాలతో రోజంతా గ్రామాలను శుభ్రంగా ఉంచుతున్నారు. చచ్చిన జంతువుల మృత కళేబరాలను చేతులతో ఎత్తివేసి శుభ్రం చేస్తారు. చాలీ చాలని జీతాలతో బతుకుతూ గ్రామాలను శుభ్రంగా చేస్తున్న పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం కరోనా కష్ట కాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా డాక్టర్లు,ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్ల సిబ్బందితో సమానంగా పారిశుద్ధ కార్మికులు సేవలు అందించారు. వారి సేవలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ప్రశంసించిన విషయం మనకు తెలిసినదే స్వచ్ఛభారత్ కు అసలు రూపమైన పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము న్యాయమైన పై రెండు డిమాండ్ల సాధన కోసం డబ్బు చెప్పు వృత్తిదారులు పరిశుద్ధ కార్మికులు మాదిగ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరుతు పై డిమాండ్లపై ఫిబ్రవరి 29న జరిగే చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద పోరుగర్జన సభ కు డప్పులు కొట్టే కళాకారులు, చెప్పులు కుట్టే వృత్తిదారులు మరియు పారిశుద్ధ కార్మికులు, అందరూ పోరుగర్జన సభ కూ తరలివచ్చి విజయవంతం చేయాలని మారపాక నరేందర్ మాదిగ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నకేరికంటే అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కందికంటి యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజవర్గ ఇన్చార్జి చింత సైదులు మాదిగ, బొజ్జ యేసు మాదిగ నాగార్జునసాగర్ నియోజకవర్గ కన్వీనర్, జిల్లా నాయకులు చింత లక్ష్మణ్ మాదిగ,చెరుకుపల్లి శాంత్ కుమార్ మాదిగ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి సిఐ కృష్ణమోహన్ కు అభినందనలు తెలిపిన భాస్కర్ రెడ్డి.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో నూతన ఇన్స్పెక్టర్గా పదవి బాధ్యతలు స్వీకరించిన డి.కృష్ణ మోహన్ కు గురువారం శాలువతో సన్మానించి పుష్పగుచం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఓసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై భాస్కర్ రెడ్డి,గిరి రాజిరెడ్డి, అశోక్ చారి,శ్రీనివాస్ చారి, నాగిరెడ్డి,తదితరులు ఉన్నారు.

# లబ్ధిదారునికి కారును అందజేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**చేర్యాల,జనవరి 11 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామానికి చెందిన గదరాజు మనోహర్ కు గత సంవత్సరం నవంబర్ లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కారును, గురువారం జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ మా కుటుంబాన్ని ఆదుకొని,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కారును ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, గ్రామ ఎంపీటీసీ గజరాజు యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం,బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సెలవులను అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాలి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 12 నుంచి 17 వరకు వరకు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు సెలవులను ప్రకటించిన నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో గల అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కచ్చితంగా సెలవులను అమలు పరిచేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని నిబంధనలను అతిక్రమించి సెలవులలో తరగతులు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాగర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# అక్రమ నిర్మాణానికి జిహెచ్ఎంసి అధికారుల అండ

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**





కూకట్ పల్లి నియోజకవర్గం,బాలానగర్ డివిజన్లో హనుమాన్ టెంపుల్ కామన్ సమీపంలో అక్రమ నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధి, ఎస్ టి ఎఫ్ ఇంచార్జ్ 23 సర్కిల్ డి.ఈ.శ్రీదేవి అండగా నిలుస్తున్న వైనం.!అక్రమంగా నిర్వహిస్తున్న హాస్టల్ భవనంపై చట్టానికి వ్యతిరేకంగా పర్మిషన్ లేకుండా ఉన్న పాత భవనంపై అదనంగా 2 ఫ్లోర్స్ నిసిగ్గుగా వేస్తున్నారు.దీనిపై స్థానిక నాయకుడు మహంకాళి శివశంకర్ ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం తీసుకోవట్లేదు. దీనిపై డి.ఈ . శ్రీదేవి నామమాత్రం చర్యలు తీసుకొని చేతులు దులుపుకొన్నారు. ఈ అక్రమ నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధి అండగా ఉన్నట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా జిహెచ్ఎంసి అధికారులు అక్రమ కట్టడాలపై ఉక్కుపాదంతో చర్యలు తీసుకోవాలని కోరారు.

# మెగారక్త దాన శిభిరం విజయవంతం చేయండి-ఏబీవీపీ




**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

ఏబీవీపీ ఆధ్వర్యంలో వీరపట్నం శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ.సంజీవ రెడ్డి మాట్లాడుతూ... స్వామీ వివకానంద మాట ఎబివిపి భాట అనే నినాదంతో ఎబివిపి ముందుకు వెళ్తుందని,కావున జనవరి 12,ఆయన 161 జయంతి సందర్భంగా జాతీయ యువజనోత్సవంగా ప్రతీ ఒక్కరు జరుపుకుంటమని,ప్రతి సంవత్సరం ఆయన జయంతి సందర్భంగా అనేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆశయం తో విద్యార్థి పరిషత్ ముందుకు వెళుతుందని అన్నారు మరియు విద్యార్థి సమస్యలపై అనేకమేనా పోరాటాలు చేస్తూ సమాజంలో అనేకమేనా మార్పునకు ఏబీవీపీ దోహదపడుతుందాని,జాతీయ పునఃనిర్మాణం కోసం ఏబీవీపీ పని చేస్తుందన్నారు,ఈ సందర్భంగా ఏబీవీపీ వీరాపట్నం శాఖ ఆధ్వర్యంలో స్థానిక రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నంలో వేష్ణవి గార్డెన్ లో మెగారక్త దాన శిభిరంను నిర్వహించడం జరుగుతుందని. ఈకార్యక్రమంలో విద్యార్థులు ,పెద్దలు,యువకులు,పరిషత్ ఆత్మీయులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఏబీవీపీ వీరపట్నం శాఖ తెలియజేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యంశెట్టి జగదీశ్,నగర కార్యదర్శి దుద్రపెల్లి మహేందర్,గుంజ నవీన్,శివ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలో గొర్రెకుంట విద్యార్థులు.

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జడ్పీహెచ్ఎస్ గొర్రెకుంట పాఠశాల విద్యార్థులు వ్యవసాయ పనులు రైతులు సాగు చేస్తున్న విధానాలను తెలుసుకోవడానికి గొర్రెకుంట శివారులోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.క్షేత్ర పర్యటన వలన, ప్రత్యక్ష అనుభవాలు విద్యార్థులకు బాగా గుర్తుంటాయని ప్రధానోపాధ్యాయురాలు ఎన్. జ్యోతిర్మయి తెలిపారు. క్షేత్ర పర్యటనలో



జీవశాస్త్ర ఉపాధ్యాయులు షాహిన్ సుల్తానా,పి.ఇ.టి. జె.రఘువీర్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులు రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి:

**పండుగకు గ్రామాలకు వెళ్లేవారు స్టేషన్లో సమాచారం ఇవ్వాలి ..**

**నార్కట్పల్లి సీఐ మహేష్**

**అక్షిత, చిట్యాల:**



సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని నార్కట్ పల్లి సీఐ మహేష్ అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ చిట్యాల నార్కట్పల్లి పరిధిలో జరిగే చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తమ కాలనీలలో సంచరించినట్లయితే వెంటనే వారి వివరాలు స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ప్రతి కాలనీలలో, ఇంటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు వారి వివరాలను స్థానిక పోలీసులకు అందించినట్లయితే అట్టి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తమ విలువైన వస్తువులను ఇంటిలో పెట్టకుండా తమతో పాటు తీసుకెళ్లాలని తెలిపారు. అలాగేటైమర్తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలనీ , హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందని తెలిపారు. అనుమానాస్పద, గుర్తుతెలియని వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా చిట్యాల, నార్కట్ పల్లి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు...

# పాన్ షాప్ కిరాణా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో జనరల్ స్టోర్స్ , పాన్ షాపులు కిరాణా షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా ఆదేశాల మేరకు యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని అందుకోసం పలు రకాల దుకాణ సముదాయాలను తనిఖీలు చేయడం జరిగిందని వర్ధన్నపేట సిఐ శ్రీనివాస్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్, మహేందర్ ఏఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రిషి గ్రేట్ వే పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

**అడవిదేవులపల్లి/అక్షిత ప్రతినిధి:**

మండల కేంద్రంలోని రిషి గ్రేట్ వే పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు మతసామరస్యానికి ప్రతీక అని సంక్రాంతి పండుగ సమయంలో రైతులకు పంటలు చేతికి వచ్చి ఎంతో ఆనంద ఉత్సవాలతో జరుపుతారని అన్నారు.అనంతరం భోగిమంట వెలిగించి విద్యార్థుల చేత రంగవల్లును వేయించారు.విద్యార్థులు విద్యార్థినీలు మహిళా ఉపాధ్యాయులు నృత్యాలు చేస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస చారి ఉపాధ్యాయులు వంగూరు శ్రీనివాస్,నాగ సైదులు,షేక్ అన్వర్, సునీత,రమణ,వీణ,రుచిక, మధుస్మిత, సరస్వతి, అనిల్,లచ్చు, చిలకమర్రి సతీష్ కుమార్ ,సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్



**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

మంచాల మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయకుండా కాలయాపన చేస్తుంది అని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అనటం సరైన పద్ధతి కాదు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి కొద్ది నెలలు కూడా కాలేదు పూర్తిస్థాయిలో క్యాబినెట్ విస్తరణ కూడా కాలేదు అప్పుడే కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి పనులు చేయటం లేదు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రజలను చైతన్య వంతం చేయాలి ప్రభుత్వం పై పోరాటం చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు అనటం సిగ్గుచేటు బి ఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయలేదు, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేయలేదు,ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఏ ఒక్క రైతు కూడా పంట నష్ట పరిహారం అందలేదు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి ప్రాణాలు వదిలిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోలేదు, ఇది నిజం కాదా పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరి కూడా పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలకు ఇచ్చన మాట తప్పి పది సంవత్సరాలు కాలయాపన చేసింది నిజం కాదా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాట ఇచ్చిందంటే తప్పదు అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకే తెలుసు అందుకే కాంగ్రెస్ పార్టీని నమ్మి ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వాగ్దానం చేసిన ఆరుగ్యారంటీల పథకాలు అమలు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తూ ఒక్కొక్క సంక్షేమ పథకం అమలు చేస్తూ పాలన కొనసాగిస్తున్నాడు అన్నారు ప్రజలకు ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం అతిత్వరలోఆరు గ్యారంటీల పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాలయాపన చేసే ప్రభుత్వం కాదు ప్రతిరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాల అమలు కోసం వివిధ శాఖల అధికారులతో చర్చలు కొనసాగిస్తూ పాలన సాగిస్తున్న గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు ఇప్పటికైనా బి ఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలి అన్నారు.

# అమ్మఒడి శంకర్ మరణం తీరని లోటు

## సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**






ఆత్మీయ మిత్రుడు, వంగపల్లి లోని అమ్మఒడి అనాదాశ్రమ నిర్వాహకులు, శ్రీ జెల్లా శంకర్ గారు



అనాథల, మానసిక వికలాంగుల ఆశ్రమం “అమ్మ ఒడి” , వ్యవస్థాపకులు, మరియు నిర్వాహకులు జెల్లా శంకర్ మరణం తీరని లోటని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. చౌటుప్పల్ కు చెందిన జెల్లా శంకర్ గత పది సంవత్సరాల క్రితం ఆలేరు లో అనాథల, మానసిక వికలాంగుల కొరకు “అమ్మఒడి” ఆశ్రమం నెలకొల్పి, సేవలందించిన గొప్ప సేవాతత్పరుడని ఆయన అన్నారు. గురువారం చౌటుప్పల్ లో శంకర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కొడారి వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకున్నా, ఎంతో శ్రమకోర్చి ఆశ్రమం నిర్వహించిన శంకర్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన శంకర్ 2009 నుండి 2014 వరకు “ప్రత్యేక తెలంగాణ ఉద్యమం” లో క్రియాశీలకంగా పాల్గొని, కోర్టు కేసులు తిరిగి జైలుశిక్ష అనుభవించాడని ఆయన అన్నారు. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా జెల్లా శంకర్ కుటుంబానికి 250 గజాల ఖాళీ స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు.గత దశాబ్దం క్రితం ఆలేరు లో అమ్మఒడి ఆశ్రమం ను ఏర్పాటు చేసి, ఆ తరువాత పెద్ద కందుకూరు లో,ఆ తరువాత వంగపల్లి లో నిర్వహిస్తూ, సుమారు ముప్పై మంది అనాథలకు , మానసిక వికలాంగులకు నిస్వార్థంగా సేవలందించిన జెల్లా శంకర్ సేవలను ప్రభుత్వం గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా తన ఆరోగ్యం గురించి సరిగా పట్టించుకోకపోడంతో, ఈ నెల 10న (బుధవారం రాత్రి) ఆశ్రమ నిర్వాహకుడు మరణించడంతో, ఆశ్రమం పెద్దదిక్కు కోల్పోయిందని, ఆశ్రమ వాసుల్లో విషాదచాయలు అలుముకున్నాయని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఆశ్రమం లోని అనాథలను, మానసిక వికలాంగులను ఇతర ఆశ్రమం లోనికి చేర్చి, ఆదుకోవాలని ఆయన కోరారు. గురువారం చౌటుప్పల్ లో జెల్లా శంకర్ అంతిమయాత్రలో నాయకులు ఉప్పు కృష్ణ, మచ్చ ఉపేందర్,ఇంజ పద్మ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# స్వాతంత్ర ఉద్యమాలు చేసి జాతి ఉనికిని చాటుకున్న గొప్ప వ్యక్తి వడ్డే ఓబన్న

## జిల్లా రెవెన్యూ అధికారి సంగీత




**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

స్వాతంత్ర్య ఉద్యమాలు చేసి జాతి ఉనికిని చాటుకున్న గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న అని, వడ్డె ఓబన్న ధైర్య సాహసాలు అనన్యసామాన్యం అని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. వడ్డె ఓబన్న 208వ జయంతి సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వడ్డె ఓబన్నచిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇతర అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని, ఆ మహనీయుని స్మరిస్తూ, అధికారికంగా జయంతిని నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. నల్లమల ప్రాంతం చుట్టూ బ్రిటీష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వడ్డెరలు, బోయలు, చెంచులు మొదలైన సంచార జాతులకు నాయకత్వం వహించారని, వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంగం ప్రెసిడెంట్ డి. వెంకటరమణ, వడ్డెర కుల సంఘం నాయకులు పండుగుల ఎల్లయ్య, దేవంగుల కృష్ణ, వరికుప్పల సుధాకర్, వరికుప్పల వెంకటేశ, వరికుప్పల శ్రీశైలం, పల్లపు విగణేష్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంచతంత్ర పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

చేర్యాల,జనవరి 11 అక్షిత ప్రతినిధి: సంక్రాంతి సంబరాల్లో భాగంగా చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాలలో గురువారం చిన్నారులు హరిదాసు మరియు రైతు వేషధారణలు వేయగా,ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లను పోసి ఆశీర్వదించారు. అలాగే విద్యార్థులు పతంగులతో ఆటలాడి భోగిమంటలతో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో హరిదాసు, రైతు వేషధారణలను అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విధులు సక్రమంగా నిర్వర్తించినప్పుడే సరైన సంతృప్తి



**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

ప్రతి ఉద్యోగి తన వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తిస్తూనే,ఆ సంస్థ అభివృద్ధికి కృషి చేయడం అలవర్చుకోవాలని మాడుగులపల్లి మండల ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారిని వెంకటమ్మ అన్నారు. మాడుగులపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల బదిలీలలో తిప్పర్తి ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన నరసింహ నాయక్ ను మాడుగులపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరసింహ నాయక్ ప్రధానోపాధ్యా యులుగా, మండల విద్యాశాఖకు పెద్దదిక్కుగా, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా పని చేస్తూనే, పాఠశాలలో తరగతులు బోధించేవాడని, పాఠశాల అభివృద్ధి కి కూడా కృషి చేశారని , వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. సన్మాన గ్రహీత నరసింహ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని తద్వారా, పాఠశాల అభివృద్ధికి దోహదం చేసినట్లు అవుతుందని అన్నారు. నరసింహ నాయక్ సేవలను పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు కొని యాడారు. అనంతరం వారిని శాలువాలు మెమెంటో లతో సత్కా రించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, నాగేశ్వరరావు, వెంకట్రాములు,వినోద,కొండకింది శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, సైదులు, శ్రీనివాస్,పాఠశాల సిబ్బంది భాగ్యావతి, భగవంత రెడ్డి, పద్మ, రిసోర్స్ పర్సన్ యాదగిరి పాల్గొన్నారు.

# వెలిమినేడు సింగిల్ విండో నూతన చైర్మన్ ఎన్నిక

**అక్షిత, చిట్యాల:**

చిట్యాల మండలంలోని వెలిమినేడు సింగిల్ విండో నూతన చైర్మన్గా ఎలిమినేడు కు చెందిన ఏనుగు రఘుమా రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన నూతన అధ్యక్షుడి ఎన్నిక సందర్భంగా మొత్తం 12 మంది డైరెక్టర్లకు గాను వైస్ చైర్మన్ తో పాటు పదిమంది డైరెక్టర్లు రఘుమారెడ్డిని చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి కిరణ్ కుమార్ రఘు కుమార్ రెడ్డిని చైర్మన్గా నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

**ఎమ్మెల్యే వీరేశం అభినందనలు:**

వెలిమినేడు సింగిల్ విండో నూతన చైర్మన్గా ఏనుగు రఘుమా రెడ్డి ఎన్నిక అవడంతో నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయనను కలిసి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో పరిధిలోని రైతుల సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం నూతన చైర్మన్గా ఎన్నికైన రఘుమా రెడ్డికి వైస్ చైర్మన్ తో పాటు డైరెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు..

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు







**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబురాలు ఆనందోత్సవాలతో నిర్వహించారు.పంచె కట్టు సాంప్రదాయ చీరకట్టులో పాఠశాల చిన్నారులు ఈ వేడుకల్లో నూతన శోభను సంతరించుకున్నారు. విద్యార్థులంతా భోగిమంటలు వేసి ఉత్సాహంగా గడిపారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి బొమ్మల కొలువు పెట్టారు. పాఠశాల ప్రాంగణమంతా అందమైన రంగవల్లులతో ముస్తాబు చేసి డు డు బసవన్నలా ఆటా పాటా హరిదాసుల కీర్తనలు కోడిపందాల జోరు గాలిపటాల సందడి గొబ్బెమ్మ పాటలతో వేడుకలు హోరెత్తాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతిని మూడు రోజులపాటు భోగి సంక్రాంతి కనుమ పర్వదినాలుగా జరుపుకుంటున్నామన్నారు. మన తెలుగు సాంప్రదాయాలను ముందు తరాలకు అందించడానికి ఈ సంక్రాంతి పర్వదిన వేడుకలు ఉత్సాహంగా ఉరూరా జరుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**– ఆకట్టుకున్న బొమ్మల కొలువు**

సంక్రాంతి సంబరాల్లో పాఠశాల చిన్నారులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందరినీ ఆకట్టుకుంది. వివిధ రకాల బొమ్మలను చిన్నారులు ఈ వేడుకల్లో పెట్టి సరదాగా గడిపారు. రంగురంగుల వివిధ వెరైటీ బొమ్మలు, ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్ బొమ్మలు చెక్క బొమ్మలు మట్టితో తయారుచేసిన బొమ్మలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ బొమ్మలకొలువు పాఠశాల చిన్నారుల సృజనాత్మకతకు అద్దం పట్టింది. బొమ్మల కొలువులో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు.

# రంగారెడ్డి జిల్లా ఆర్డీవోలు ఫామ్‌బి 7, ఫామ్‌బి 8 దరఖాస్తు పరిశీలించాలి..కలెక్టర్ శశాంక్

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున జిల్లాలోని ఆర్డీఓలు ఫామ్-7, ఫామ్-8 దరఖస్తులను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆర్డీఓలతో పార్లమెంట్ ఎన్నికలు, ధరణి, తదితర అంశముల పై జిల్లా కలెక్టర్ శశాంక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించిన వాటి విషయంలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలన జరిపించాలని, డూప్లికేషన్ లు లేకుండా చూడాలని అన్నారు. ఫామ్-8 ద్వారా మార్పులు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఇంకనూ ఎక్కడైనా కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ముఖ్యంగా 1450 పైచిలుకు ఓటర్లు కలిగిన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ప్రతిపాదించాలని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ జరిగిన పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తూ, అందుకు గల కారణాలను అన్వేషించాలని



సూచించారు.ప్రజావాణిలో ధరణికి సంబంధించిన దరఖాస్తులు అధిక మొత్తంలో పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని, ధరణిలో చేసేటప్పుడు తప్పులు జరగకుండా చూసుకొవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధరణిలో భూసమస్యలపై దరఖస్తు చేసుకునేటప్పుడు సరియైన ఫారంలో నింపేల సూచించాలని, ఈ విషయం మీ సేవ వారికి కూడా తెలపాలన్నారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీలో అలసత్వం వహించరాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలు జరుపుకున్న వడ్డేపల్లి విద్యార్థులు

**వరంగల్ , అక్షిత వరంగల్:**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల వడ్డేపల్లిలో విద్యార్థినీ విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమము ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ కందగట్ల సురేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు నరసింహారెడ్డి ప్రత్యూష, కృష్ణ వేణి,రాజగోపాల చారి భాగ్యకుమారి, మరియు మల్లారెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి వాసవి వనిత క్లబ్ వాసవి రుద్రాక్ష ప్రెసిడెంట్ పల్లెర్ల ప్రభాకరం పద్మ చకిల రాజవీరు అయిత నాగేశ్వరరావు పాల్గొని జూనియర్ సీనియర్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.